


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 18 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 171

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. దశమి ఉ.11.06, ఉత్తరా రా.12.15, వర్జ్యం ఉ.5.36 నుంచి 7.12 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.7.14 వరకు

# హ్యాట్రిక్ కొట్టబోతున్నాం



## తిట్టడం కోసం మనం ఎరినైనా ఎన్నుకుంటామా?

- ఎన్నికల తర్వాత విదేశీ పర్యటనలకు సిద్ధమవుతున్నారు
- ఉచిత బస్సు ప్రయాణాలతో మెట్రోకు కష్టాలు ఖాయం
- ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ విమర్శలు ● అక్రమార్కులు దోచుకున్న సొమ్ములు తిరిగి పేదలకు చేరుస్తాం

ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ప్రతిపక్షాలపై విమర్శల ధాటి పెంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . మా ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుందన్నారు. గెలిచినత పేదల కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకోబోతున్నామని చెప్పారు.

6లో

## బీజేపీకి 272 సీట్లు
# రాకపోతే ఎలా ?
## 400 స్థానాలపై కమల నాధుల ఆశలు


- ప్రధానిగా నరేంద్ర మోడీ మరోసారి ప్రమాణ స్వీకారంచేస్తారని ధీమా
- అవకాశం 60 శాతం కంటే తక్కువగా ఉన్నప్పుడు ప్లాన్ బీ అవసరం
- రిజర్వేషన్లు కూడా రద్దు చేస్తామనే తప్పుడు కథనాలతో ఇండియా కూటమి ప్రచారం ● ఆత్మవిశ్వాసంతో హోమ్ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు..!

లోక్‌సభ ఎన్నికల్లో ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. నాలుగు దశల ఓటింగ్ తర్వాత, భారతీయ జనతా పార్టీకి ఇప్పటికే మెజారిటీ వచ్చిందని, ఇప్పుడు అది 400 దాటుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతిపక్షం అతని వాదనలపై అపహాస్యం చేస్తోంది, కానీ అమిత్ షా ఆత్మవిశ్వాసంతో ఉన్నారు.



6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 253 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 62 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● రూపాయితో డాలరు మారకం విలువ రూ. 83.34

## నిందితుల జాబితాలో ఆప్



6లో

- సుప్రీంకు తెలిపిన ఈడీ
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంలో పిటిషన్‌లపై విచారణ
- రూ. 100 కోట్ల లంచంలో గోవా ఎన్నికలలో రూ. 45 కోట్ల ఖర్చు

## హింసపై ఈసీకి సీఈవో నివేదిక




6లో

- కీలక నేతల అరెస్టులకు అవకాశం?
- పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో జరిగిన ప్రతి ఘటనపైనా సిట్
- అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరింపు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మెట్రో నుంచి వైదొలగనున్న
# ఎల్ అండ్ టి?

- ఫ్రీ బస్ పథకంతో నష్టాలొస్తున్నట్లు భావిస్తున్న సంస్థ
- మహిళల ఆక్యుపెన్సీ తగ్గిందని వెల్లడి ● వైదొలగాలనుకుంటే ఆ నిర్ణయాన్ని స్వాగతిస్తాం
- ఫ్రీ బస్ పథకాన్ని ఆపబోమని స్పష్టం చేసిన రేవంత్

వివరాలు-6లో



## పోలింగ్ అనంతరం హింసపై
# సిట్ ఏర్పాటు

- వినీత్ బ్రిజ్ లాల్ ఈ సిట్‌కు నాయకత్వం
- ఘర్షణల వెనుక కీలక నేతల్ని అరెస్టు చేసే అవకాశాలు ● దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఘటనలు
- పలు ఘటనల్లో పోలీస్ ఉన్నతాధికారుల వైఫల్యం ● ఇప్పటికే పలువురిని సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం



2లో

## అంతా ఇంతే!




హ్యాట్రిక్ కొట్టాలంటే ఏ ట్రిక్ ప్రయోగించాలో చెప్పలంటున్నారు సార్

# లండన్‌కు జగన్

- మండిపడుతున్న విపక్షాలు..! ● ముందుగా లండన్‌లో కుమార్తె దగ్గరకి ● ఆపై ఫ్రాన్స్, స్విట్జర్లాండ్‌కు వెళ్లే ఆస్కారం ● రాజకీయాలకు దూరంగా కుటుంబ సభ్యులతో గడపడానికే ప్రాధాన్యం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి రాత్ర 11 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరిన ఆయన తొలుత లండన్ లో కుమార్తె వద్దకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది . లండన్ లో కుమార్తెను కలిశాక ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ కు వీరు వెళ్లే అవకాశం ఉంది. అధికారికంగా మాత్రం ఈ టూర్ కు సంబంధించిన వివరాలేవీ వెల్లడించడం లేదు.



2లో

## అమేథీ నుంచే వచ్చా..
# ఎప్పటికీ వారితో ఉంటా

- తన తండ్రికి, అమేథీకి ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినన్న రాహుల్ ● రాజకీయాల గురించి తాను అమేథీ నుంచే నేర్చుకున్నానని వ్యాఖ్య ● రాజ్యాంగాన్ని మార్చాలని మోడీ భావిస్తున్నారని విమర్శ

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీ పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తర్రపదేశ్లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరఫున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు.



6లో

## కడప కోర్టు ఆదేశాలపై
# సుప్రీం స్టే

- షర్మిల, సునీతల పిటిషన్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు
- వివేకా హత్యపై మాట్లాడవద్దన్న కడప కోర్టు
- కోర్టు ధిక్కరణ జరిమానా కూడా విధించిన కడప న్యాయమూర్తి ● కడప కోర్టు ఏకపక్షంగా ఉత్తర్వులు ఇచ్చిందన్న సుప్రీంకోర్టు

వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. కడప కోర్టు ఉత్తర్వులు సుప్రీం తీర్పునకు విరుద్ధంగా ఉన్నాయని.. వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



6లో



# ఐప్యాక్ ఆఫీసులో జగన్ చెప్పిన మాటలు పనిచేయలేదు : దేవినేని

అమరావతి..ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిన్న విజయవాడ ఐప్యాక్ కార్యాలయంలో చెప్పిన మాటలేవీ వైసీపీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని కలిగించలేకపోయాయని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా అన్నారు. ఇవాళ ఆయన అమరావతిలోని ఎన్టీఆర్ భవన్ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ మాటలు పనిచేయకపోవడంతో ఈ ఉదయం ఆంధ్రా గోబెల్స్ సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందుకొచ్చాడని పేర్కొన్నారు. నాడు పార్లమెంటు భవనాన్ని హిట్లర్ ఎలా తగలబెట్టుకుని ప్రతిపక్షాలపై ఆరోపణలు చేశాడో, ఇప్పుడు గోబెల్స్ కూడా పెద్దారెడ్డి ఇంటిపై మేం దాడి చేశామని, మేం సీసీ కెమెరాలు పగులగొట్టామని అసత్యప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. జగన్ మాటలను వైసీపీ శ్రేణులు నమ్మడం లేదు... అందుకే వైసీపీ క్యాడర్ కాడి వదిలేసింది. నాయకులు, కార్యకర్తలు మీ మాటలు నమ్మే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రేమో విదేశాలకు వెళ్లిపోతున్నాడు, మీ నాయకుల తాలూకు కంపెనీల వాహనాల బయటి రాష్ట్రాలకు, బయటి దేశాలకు పంపించేసుకుంటున్నారు. అందుకు చిత్తూరు జిల్లాలో పీఎల్ఆర్ కంపెనీ వాహనాలు ఎక్స్ పోర్ట్ అవుతుండడమే నిదర్శనం. ఎవర్ని నమ్మించాలని సజ్జలా... ఇవాళ మళ్లీ సొల్లు కబుర్లు మొదలుపెట్టావు? కేఏ పాల్ ఆత్మవిశ్వాసం ఏ స్థాయిలో ఉందో, నిన్న జగన్ మాటల్లో ఆత్మవిశ్వాసం కూడా అదే స్థాయిలో ఉంది! కాబట్టి పిచ్చి ప్రేలాపనలు మానేయండి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీ కొంప ముంచింది. మీ ప్రచార పిచ్చి, మీ ఫొటోల పిచ్చి... తాతముత్తాలు ఇచ్చిన భూములను కొట్టేయాలని మీరు చేసిన చట్టాలే మీ ప్రభుత్వానికి ఉరితాళ్లు అయ్యాయి. ఇవాళ ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు వచ్చింది. దాని ఫలితమే జనసునామీ... అందుకే మీకు చెవులు గింగుర్లెత్తుతున్నాయి... దాంతో రోజుకొకరు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నారు. మొదటి క్యాబినెట్ లో కానీ, రెండో క్యాబినెట్ లో కానీ... 40 మంత్రుల్లో ఒక్కడు కూడా మీడియా ముందుకు వచ్చి మేం గెలుస్తున్నాం అని ధైర్యంగా మాట్లాడడంలేదు... 40 మంది మంత్రులు ఓడిపోతున్నారు.

## పోలింగ్ అనంతరం హింసపై

# సిట్ ఏర్పాటు

అమరావతి : ఏపీలో చోటు చేసుకున్న హింసాత్మక సంఘటనలపై ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృఎందంను ఏర్పాటు చేసింది. ఈ బృఎందానికి వినీత్ బ్రిజ్ లాల్ నాయకత్వం వహిస్తారు. మొత్తం 13 మంది సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటు చేసింది. పలువురు డీఎస్పీలు, సీఐలు ఉన్నారు. అల్లర్లపై ప్రత్యేక దర్యాప్తు బృఎందాన్ని ఏర్పాటు చేసి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఈసీ ఇప్పటికే ఆదేశించింది. ఈ సిట్ రెండు రోజుల్లో కీలక చర్యలు తీసుకుని నివేదికను ఈసీకి సమర్పించే అవకాశం ఉంది. పోలింగ్ రోజు మధ్యాహ్నం ప్రారంభమైన హింస నాలుగు రోజుల పాటు కొనసాగింది. మాచర్ల, నరసరావుపేట, పల్నాడు, చంద్రగిరి, తాడిపత్రి, తిరుపతిల్లో జరిగిన ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం సృఎష్టించాయి. ఈ అల్లర్ల కేసులన్నింటినీ సిట్ పూర్తి స్థాయిలో విచారించనున్నది. ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్ లను కూడా సిట్ పరిశీలించి అదనపు సెక్షన్లు చేర్చనుంది. ఘర్షణలకు సంబంధించి కుట్రలో పాలు పంచుకున్న కొంత మంది సీనియర్ రాజకీయ నేతల్ని కూడా అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా చేస్తారన్న సమాచారం ఉండటంతో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృఎష్ణారెడ్డితో పాటు ఘర్షణల్లో నేరుగా పాల్గొని దాడులు చేసిన ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. వాస్తవానికి వీరిని హౌస్ అరెస్టులో ఉంచారు. అయినా వీరు అజ్ఞాతంలోకి వెళ్లడంతో పోలీసుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. మరో వైపు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికలు జరిగిన తరువాత చెలరేగిన హింసాత్మక సంఘటనలపై ప్రాథమిక విచారణ పూర్తి చేసి కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదికను పంపినట్లు తెలుసతోంది. నరసరావుపేట, పల్నాడు, చంద్రగిరి, మాచర్, తాడిపత్రి, తిరుపతిలో చోటు చేసుకున్న సంఘటనలపై రాష్ట్ర ఈసీ ఆఫీస్, కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. ఉద్దేశపూర్వకంగా చేసిన ఘర్షణలు.. ఈసీ వైఫల్యం అనేలా చేస్తున్న ఆరోపణలను కూడా నివేదికలో పేర్కొన్నట్లుగా చెబుతున్నారు. మరో వైపు పలు ఘటనల్లో పోలీస్ ఉన్నతాధికారుల వైఫల్యం కనిపించడంతో ఇద్దరు ఎస్పీ స్థాయి అధికారుల్ని సస్పెండ్ చేశారు. మరికొంత మందిని బదిలీ చేశారు. పలువురు దిగువస్థాయి పోలీసు అధికారుల్ని సస్పెండ్ చేశారు. ఇప్పటికే కౌంటింగ్ అనంతర హింస ఎక్కువగా ఉంటుందని ఇంటలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు జారీ చేయడంతో పెద్ద ఎత్తున బలగాలను ఏపీకి తరలిస్తున్నారు.

# విదేశాలకు సీఎం జగన్

- మండిపడుతున్న విపక్షాలు..!
- ముందుగా లండన్‌లో కుమార్తె దగ్గరకి ఆపై ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ కు వెళ్లే ఆస్కారం
- రాజకీయాలకు దూరంగా కుటుంబ సభ్యులతో గడపడానికే ప్రాధాన్యం
- జూన్1 తిరిగి వస్తారంటున్న పార్టీ వర్గాలు
- రాష్ట్రంలో అనూహ్యఘటనలు జరుగుతుంటే సిఎం విదేశీ పర్యటనలా?
- జగన్ విదేశీ యాత్రపై భగ్గుమంటున్న విపక్షాలు



అమరావతి... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి రాత్ర 11 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరిన ఆయన తొలుత లండన్ లో కుమార్తె వద్దకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది . లండన్ లో కుమార్తెను కలిశాక ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ కు వీరు వెళ్లే అవకాశం ఉంది. అధికారికంగా మాత్రం ఈ టూర్ కు సంబంధించిన వివరాలేవీ వెల్లడించడం లేదు. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు జూన్ 1 వరకు ఆయన లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ లో పర్యటిస్తారు. నిజానికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ తీరక లేకుండా గడిపిన జగన్ కు కాస్త విశ్రాంతి దొరికింది. మే 13న ఏపీలో ఎన్నికలు ముగిసిన తరుణంలో దీంతో జగన్ విశ్రాంతి కోసం విదేశాలకు వెళ్లి రావాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సిబిఐ కోర్టులు పిటీషన్ దాఖలు చేసారు. జగన్ విదేశీ పర్యటనకు ఇటీవల హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చేలోపే ఆయన తిరిగి రాష్ట్రానికి రానున్నారని పార్టీ వర్గాలు చెవుతున్న మాట. ఇక జగన్ గతంలోనూ పలుసార్లు కుటుంబ సభ్యులతో కలిసి విదేశాల్లోని పర్యాటన ప్రాంతాలకు వెళ్లివచ్చారు. కాగా, ఎన్నికలు ముగియడంతో కొన్ని రోజులుగా ఇతర ప్రధాన పార్టీల నేతలు కూడా కుటుంబ సభ్యులతో గడువుతూ కనపడుతున్నారు. చాలా మంది నేతలు రాజకీయాల తర్వాత కుటుంబ సభ్యులతో గడపడానికే ప్రాధాన్యం ఇస్తారు.

ఒకపక్క వైసీపీ టీడీపీ ల నడుమ విధ్వంసం జరుగుతుంటే జగన్ మాత్రం విదేశాలకు పయనం కావటంతో విపక్షాలు మండి పడుతున్నాయి. రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులను అదుపు చేయాల్సిన సీఎం.. ఇప్పుడు విదేశి పర్యటనకు వెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# అధికారులను మార్చిన చోటే అల్లర్లు



విశాఖపట్నం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల కమిషన్ నియమించిన రిటైర్డ్ పోలీసు అధికారి ఏక పక్ష నిర్ణయంపై గవర్నర్‌ను కలిసినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అధికారి మార్పులో జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల కొన్ని ఘటనలు జరిగాయని, అందుకే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఏ ప్రాంతంలో అధికారుల మార్పిడి జరిగిందో అక్కడే అల్లర్లు జరిగాయని అన్నారు. తొందరపాటు నియమకాల వల్ల హింసాత్మక ఘటనలు జరిగాయని మంత్రి బొత్స పేర్కొన్నారు. అధికారులను నియమించేటప్పుడు వాళ్ల పూర్వపరాలు తెలుసుకోవాలని తెలిపారు. రాజకీయ కక్షతో హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. హింసా ఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు కక్షపూరిత చర్యలు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనవసరంగా తమపై నిందలు వేయడం సరికాదని అన్నారు. హింసాకాండకు వైఎస్సార్‌సీపీ పూర్తి వ్యతిరేకమని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం హింసను ప్రేరేపించవద్దని అన్ని పార్టీలను కోరుతున్నట్లు చెప్పారు. పోలీసులు ఏ రాజకీయ పార్టీల ప్రలోభాలకు లోను కాకుండా నిస్పక్షపాతంగా పనిచెయ్యాలన్నారు. మళ్లీ అధికారంలో వచ్చేది తామనేనని అన్నారు బొత్స సత్యనారాయణ. 175 సీట్లకు దగ్గరగా గెలవబోతున్నామని చెప్పారు. జూన్ 9న విశాఖలోనే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం జరుగుతుందని తెలిపారు. టీడీపీ ఫలితాల పై ఢీలా పడింది. అందుకే మహానాడు వాయిదా వేసుకున్నారు. ఉత్తరాంధ్రలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చిన్న చిన్న సంఘటనలను ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం వాడే ప్రయత్నం చేయొద్దు. పోలీసులు కూడా న్యాయ బద్దంగా వ్యవహరించండి. రాజకీయ పార్టీలు హింసను ప్రోత్సహించవద్దు. వైయస్సార్ సీపీ అలాంటి హింసలు ప్రోత్సహించదు. నిన్న విశాఖ పార్లమెంట్ పరిధిలో జరిగిన ఓ ఘటనను రాజకీయం చేస్తున్నారు. త్వరలో విశాఖ కేంద్రంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ప్రారంభిస్తున్న దశలో విశాఖ ప్రశాంతతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. విశాఖ ప్రశాంతతను కాపాడాలని కోరుకుంటున్నా. రాజకీయ నాయకునిగా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం రావాలని కోరుకోవాలి. కానీ రాష్ట్ర ప్రయోజనాల రీత్యా మా పార్టీ సీట్లు అవసరం వుండేలా కేంద్రంలో అధికారం రావాలని కోరుకుంటున్నా. ఉత్తరాంధ్ర లో 34 సీట్లు వస్తాయి. ప్రజా తీర్పు ఆధారంగా విశాఖ పరిపాలన రాజధాని చేయాలని కోర్టును కూడా కోరుతామని పేర్కొన్నారు.

# ఏపీలో ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ వాయిదా



అమరావతి: ఏపీలో ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ, వార్డు సచివాలయాలకు ఈ-ఆఫీస్‌ను విస్తరించడం, ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో వైకాపా ప్రభుత్వం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు.. గవర్నర్, ఏపీ సీఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా ఈ-ఆఫీస్ అప్ గ్రేడేషన్‌పై ఎన్ఐసీ ప్రతినిధులను పిలిపించి ఆరా తీశారు. అనంతరం అప్‌గ్రేడేషన్ ప్రక్రియను నిలిపివేయాలని ఎన్ఐసీని ఎంకే మీనా ఆదేశించారు. ఈనెల 17 నుంచి 25 వరకు ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ చేపట్టనున్నట్టు ఇప్పటికే ఎన్ఐసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ ఆదేశాల నేపథ్యంలో తదుపరి షెడ్యూల్‌ను తర్వాత విడుదల చేస్తామని ప్రభుత్వ శాఖలకు సమాచారం అందించింది. ప్రస్తుతం ఉన్న ఈ- ఆఫీస్ వెర్షన్‌తోనే విధులు నిర్వహించాలని ప్రభుత్వ విభాగాలను ఆదేశించింది.

# ఏడుకొండలపై ఎటు చూసినా భక్తజనమే



తిరుమల: తిరుమల కు భక్తులు పోటెత్తారు. వేసవి సెలవుల దృఎష్ట్యా ఏడుకొండలపై ఎటు చూసినా భక్తజన సందోహం కనిపిస్తోంది. అనూహ్యంగా పెరిగిన రద్దీతో సామాన్య భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు 24 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు భక్తులతో నిండిపోయి.. ఔటర్ రింగురోడ్డులో 3 కిలోమీటర్ల మేర భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. క్యూలైన్‌లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది తాగునీరు, అల్పాహారం అందిస్తున్నారు.

***తిరుమలలో జోరు వాన..***

తిరుమలలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో శ్రీవారి ఆలయ ప్రాంగణం తడిసిముద్దయింది. స్వామివారి దర్శనం అనంతరం లడ్డూ విక్రయ కేంద్రాలు, గదులకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బంది పడ్డారు. తితిదే ఏర్పాటు చేసిన షెడ్ల వద్ద భక్తులు తలదాచుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు వర్షం కురవడంతో తిరుమల కొండల్లో చల్లని వాతావరణం ఏర్పడింది.

# ఈసీ ఆదేశాలు అమల్లోకి తీసుకురావాలి

- పోలింగ్ తర్వాత జరిగిన ఘటనలపై ఈసీ ఆగ్రహం
- తెలుగుదేశానికి ఓటు వేశారని వైసీపీ రౌడీ మూకలు దాడులు
- రాజంపేట డీఎస్పీ చైతన్య చేస్తున్న అక్రమ దాడులపై చర్యలేవీ?
- ఎన్నికల నిర్వహణ విషయంలో పలు అంశాల్లో సీఎస్ ద్వారా జోక్యం తోనే హింస
- తెలుగుదేశం నేత కనకమేడల రవీంద్రకుమార్




అమరావతి: రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఏపీ ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ కోరారు. ఒకవైపు ఈసీ రాష్ట్ర ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా... మరోవైపు అధికార పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కొందరు స్థానిక పోలీసులు ఇంకా సహకారం అందిస్తున్నారని చెప్పారు. తాడిపత్రితో తనకు సంబంధం లేకపోయినా... రాజంపేట డీఎస్పీ చైతన్య చేస్తున్న అక్రమ దాడులపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పందించి వెంటనే తగిన యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలింగ్ రోజు నుంచి అనేక ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా... కేవలం మూడు నాలుగు ప్రాంతాల్లోనే అల్లర్లు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో కూడా తెలుగుదేశానికి ఓటు వేశారని వైసీపీ రౌడీ మూకలు దాడులు చేస్తున్నారు... వారిపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేసి... నిందితులను అరెస్టు చేయాలని కోరారు. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేయడంతో సరిపెట్టకుండా ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇచ్చిన చాలా ఫిర్యాదులపై ఈసీ సమయానుకూలంగా స్పందించి ఉంటే... కొంత వరకు వైసీపీ దౌర్జన్యాన్ని నివారించగలిగే వారని తెలిపారు. రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరపడంలో అధికార యంత్రాంగం విఫలం అవ్వడానికి కారణమన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ విషయంలో పలు అంశాల్లో సీఎస్ ద్వారా జోక్యం చేసుకోవడమేనని చెప్పారు. పల్నాడు జిల్లాలో మారణాయుధాలతో అధికార వైఎస్సార్సీపీ నేతలు, గూండాలు నడిరోడ్డుపై పరేడ్ చేసినా, దాడులు చేస్తారనే సమాచారం ఇచ్చినా.... పోలీసు యంత్రాంగం, ఉన్నతాధికారులు స్పందించపోవడం అంటే.... ప్రభుత్వమే హింసను ప్రోత్సహించినట్లుగా కనిపిస్తోందన్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు... పల్నాడులో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతోపాటు... కేంద్ర బలగాల సంఖ్య పెంచాలని కోరారు. పల్నాడు, తిరుపతి, తాడిపత్రి తరహా... హింసాత్మక ఘటనలు, తెలుగుదేశం కార్యకర్తలు, సానుభూతి పరులపై దాడులు విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని కనకమేడల రవీంద్ర కమార్ కోరారు.

# గెలుస్తామని చంద్రబాబు చెప్పలేక పోతున్నారు

- కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు అన్ని సీట్లు వైసీపీవే
- చంద్రబాబు పూర్తిగా నెగెటివ్ క్యాంపెయిన్ చేశారు
- ల్యాండ్ టైట్లింగ్‌పై తప్పుడు ఆరోపణలు చేశారు
- వైసీపీ ఓడిపోతుందనే భ్రమలో టీడీపీ ఉంది
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



గుంటూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల్లో విజయంపై తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని, గత ఎన్నికల్లో గెలిచిన సీట్ల కంటే ఈ సారి ఎక్కువే గెలుస్తామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృఎష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఓటింగ్ సరళిని చూసి ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనుకోవద్దన్నారు. చంద్రబాబుకు ఆయన మీద ఆయనకే నమ్మకం లేదు. చంద్రబాబు పూర్తిగా నెగిటివ్ క్యాంపెన్ చేశారు. జగన్ ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. కుప్పంలోనూ వైఎస్సార్‌సీపీ గెలవబోతోంది. కుట్రపూరితంగా కేంద్రం సహాయంతో కొందరు అధికారులను తప్పించారు. ల్యాండ్ టైట్లింగ్‌పై చంద్రబాబు అర్థంలేని ఆరోపణలు చేశారు. చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదని సజ్జల పేర్కొన్నారు. పోలీసులు పెద్దారెడ్డి ఇంట్లోని సీసీటీవీలు ధ్వంసం చేయడం అన్యాయం. పెద్దారెడ్డి ఇంట్లో పోలీసులు సీసీ కెమెరాలు ధ్వంసం చేయడమేంటి?. దాడిపై ఈసీకి ఫిర్యాదు చేస్తున్నాం అని సజ్జల చెప్పారు. కౌంటింగ్‌లో అక్రమాలు జరుగుతాయని అనుకోవడం లేదు. కౌంటింగ్‌లో అక్రమాలు జరిగితే ఎదుర్కొంటాం. ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఇప్పటికేనీ ఈసీ తప్పు సరిదిద్దుకుంటే మంచిదని సజ్జల హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. సాంప్రదాయ ఓటు బ్యాంక్ మావైపు ఉంది. మాకు కాన్ఫిడెన్స్ ఉంది, ఓవర్ కాన్ఫిడెన్స్ లేదు. ప్రజలు ఓటింగ్ లో పాల్గొన్న తీరు చూస్తుంటే మళ్ళీ విజయం సాధిస్తాం. పోలింగ్ పర్సంటేజ్ పెరిగితే మేము ఓడిపోతామన్న భ్రమలో టీడీపీ ఉంది. మాపై వ్యతిరేకత ఉన్న వర్గాలు ఎక్కడా లేవు. ప్రజలు నమ్మటం లేదని చంద్రబాబు సుపర్ సిక్స్ గురించి ప్రచారం చేసుకోలేదు. వివేకా హత్య, ల్యాండ్ టైట్లింగ్ గురించి తప్ప తాను చేసే మంచి గురించి ఎక్కడైనా చెప్పాడా. సీఎం జగన్ చేసిన అభివృఎద్ధి సంక్షేమం అభివృఎద్ధి చూసి ఓటు వేయాలని అడిగారు. నన్ను చూసి నేను చేసిన మంచి చూసే ఓటు వేయాలని జగన్ అడిగారు. టీడీపీ గెలవడానికి ఉన్న ఒక్క కారణమైనా చెప్పగలరా? అంటూ సజ్జల ప్రశ్నించారు. చంద్రబాబు కూడా ఎన్నికల్లో విజయం సాధిస్తామని చెప్పలేక పోతున్నారు. టీడీపీ కూటమి వలనే పోలింగ్ లో హింస జరిగింది. వారు చెప్పిన అధికారులే హింసకు కారణమయ్యారు. ఇప్పుడు వాళ్లనే ఈసీ తొలగించి చర్యలు తీసుకుంది. ఇంకా తొలగించాల్సిన వాళ్ళు కొందరు ఉన్నారు. పోలింగ్ కు ముందు అడ్డగోలుగా అధికారుల బదిలీ చేశారన్నారు. అల్లర్లు జరిగాయి అంటే ఈసీ విఫలం అయ్యినట్లే. వీటి వెనుక చంద్రబాబు పాత్ర ఉన్నట్లే. ఈ-ఆఫీసు అప్ గ్రేడ్ చేస్తుంటే గవర్నర్‌కు లేఖలు రాస్తున్నారు. రికార్డులు మాయం అవుతున్నాయని పిచ్చి పిచ్చి లేఖలు రాస్తున్నారని సజ్జల ధ్వజమెత్తారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇంట్లో పోలీసులే సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. ల్యాండ్ టైట్లింగ్ గురించి ఎన్నికల తరువాత టీడీపీ ఎందుకు మాట్లాడటం మానేసింది?. ల్యాండ్ టైట్లింగ్ అమలు చేయాలని నీతి అయోగ్ చెప్పింది. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగాలంటే పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రాను తొలగించాలి. టీడీపీ కొంతమంది పోలీసులను తమ ఏజెంట్లుగా మార్చుకుంది. ప్రశాంతంగా కౌంటింగ్ జరగాలని కోరుకుంటున్నాం. ఎన్నికల కమిషన్ బాధ్యతాయుతంగా ఉంటే ఇంత విధ్వంసం అల్లర్లు జరిగేవి కావు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న వారిని పక్కన పెట్టాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నాం. కుప్పం నుంచి ఇచ్ఛావురం వరకు అన్ని ప్రాంతాల్లోనూ గెలుస్తాం. జగన్ పాలనలో లబ్ధి పొందని వర్గాలు, న్యాయం జరగని కుటుంబం అంటూ ఏమీ లేవు. అందరికీ మేలు చేసినందునే భారీ సీట్లతో గెలవబోతున్నామని సజ్జల ధీమా వ్యక్తం చేశారు.

# అధికారం కూటమిదే





తిరుమల... ఈసారి ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు ఉండి టీడీపీ అభ్యర్థి రాఘురామకృఎష్ణరాజు. తమ పార్టీకి 125 నుంచి 150 మధ్యలో సీట్లు రావచ్చని మనసులోని మాట బయటపెట్టారు. శుక్రవారం తిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఆయన, మీడియాతో మాట్లాడారు. తామే అధికారంలోకి వస్తామని జగన్ మాటలపైనా ఆయన తనదైనశైలిలో వ్యాఖ్యానించారు. తాను స్వామి సన్నిధిలో చెబుతున్నానని, ఇది ముమ్మాటికీ నిజమన్నారు రాఘురామకృఎష్ణరాజు. వైసీపీకి మహా అంటే 25 నుంచి 40 మధ్యలో సీట్లు రావచ్చారు. నాలుగు తారీఖు మధ్యాహ్నానికి మీకే తెలుస్తుందన్నారు. గురువారం కుటుంబ సమ్మేతంగా తిరుమలకు వచ్చిన రఘురామకృఎష్ణరాజు, శుక్రవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో ఎప్పుడూలేని విధంగా ఈసారి రసవత్తర పోటీ సాగింది. ద్విముఖ పోరు ఉండాల్సిన ఈ ప్రాంతంలో చతుర్ముఖంగా మారింది. అందరూ బలమైన క్షత్రియ సామాజికవర్గానికి చెందిన నాయకులే కావడంతో వీళ్ల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది.

టీడీపీ నుంచి రఘురామకృఎష్ణరాజు, వైసీపీ నుంచి పీవీఎల్ నరసింహరాజు, కాంగ్రెస్ నుంచి వేగేశ వెంకట గోపాలకృఎష్ణరాజు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా వెంటక శివరామరాజు బరిలో ఉన్నారు. ఈసారి గెలువు ఎవరిది అన్నదే అసలు పాయింట్. ఈ నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. 1983 నుంచి ఇప్పటివరకు జరిగిన తొమ్మిది ఎన్నికల్లో ఎనిమిదిసార్లు టీడీపీ అభ్యర్థులే విజయం సాధించారు. ఒక్కసారి మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఈసారి విజయం తనదేనని ధీమాగా చెబుతున్నారు రఘురామకృఎష్ణరాజు. దీనికితోడు పోలింగ్ శాతం ఎక్కువగా నమోదు కావడం తమకు కలిసొస్తుందని చెబుతున్నారు. గతంలో ఒకసారి ఓడిపోవడంతో ఓటర్లు తనవైపు ఉన్నారన్నది వైసీపీ అభ్యర్థి నరసింహరాజు మాట. రెండుసార్లు తాను టీడీపీ నుంచి గెలుపొందానని ఈసారి పీఠం తనదే అంటున్నారు స్వతంత్ర అభ్యర్థి వెంటక శివరామరాజు. కాంగ్రెస్ నుంచి వెంకట గోపాలకృఎష్ణరాజు బరిలో ఉన్నారు. తనకు గెలువు అవకాశాలున్నాయని చెప్పుకొచ్చారు. మరి నాలుగు స్తంభాలతో కింగ్ ఎవరో తెలియాలంటే నాలుగువరకు ఆగాల్సిందే.

# మాచర్ల ఘర్షణల కేసుల్లో పిన్నెల్లి బ్రదర్స్ పేర్లు

- గన్‌మెన్లను వదిలేసి అజ్ఞాతంలోకి !
- మొత్తం పదమూడు హింసాత్మక ఘటనలు
- వీడియో సాక్ష్యాలు వెలుగులోకి తెస్తున్న పోలీసులు
- తక్షణం చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలన్న ఈసీ

పల్నాడు... పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే రామకృఎష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల్లో ప్రధాన పాత్ర వెంకటరామిరెడ్డిదేనని పోలీసులు గుర్తించారు. రెంటచింతల మండలం రెంటాల.. కారంపొడి లో జరిగిన గొడవల్లో వెంకటరామిరెడ్డి పాత్ర ఉందని సీసీ ఫుటేజీ ద్వారా గుర్తించారు. వెంకటరామిరెడ్డి కి ఇద్దరు గన్ మెన్‌లు ఉన్నారు. ఇద్దరు గన్ మేన్ లు ఎస్పీ ఆఫీసులో రిపోర్టు చేశారు. తమకు తెలియకుండా .. చెప్పకుండా వెంకటరామిరెడ్డి వెళ్లిపోయారని.. కాంటాక్ట్ లో లేరని వారు ఎస్పీ ఆఫీసులో చెప్పారు. మాచర్ల నియోజకవర్గం పరిధిలో ఎన్నికల రోజు.. ఆ తరువాత మొత్తం 13 హింసాత్మక సంఘటన జరిగినట్టు పోలీసులు గుర్తించారు. వీటిలో వైసిపి వాళ్లు చేసిన దాడులపై 7 వరకు కేసు నమోదు చేసినట్లుగాతెలుస్తోంది. హత్యా ప్రయత్నం.. ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల ధ్వంసం కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. గుంటూరు రేంజ్ ఐజి త్రిపాఠి మాచర్లలో ఉండి కేసుల దర్యాప్తును పరిశీలిస్తున్నారు. పోలింగ్ తర్వాతి రోజు 14వ తేదీ జరిగిన కారంపూడిలో టీడీపీ కార్యాలయం. టీడీపీ నేతలపై దాడుల్లో నిందితులుగా పిన్నెల్లి సోదరులను చేర్చాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ విషయం తెలిసిన వెంటనే పిన్నెల్లి సోదరులు అజ్ఞాతంలోకి వెళ్లారని చెబుతున్నారు. 13, 14 తేదీల్లో జరిగిన గొడవలకు సంబంధించి సీసీ ఫుటేజీ.. వివిధ ఛానల్స్ లో ప్రసారమైన వీడియోలోని లింకులను పోలీసులు పరిశీలిస్తున్నారు. వివిధ మీడియా ఛానల్స్ కి ఫోన్ చేసి ఆధారాలు ఇవ్వాలని కోరుతున్నారు. దాడులపై వీడియో సాక్ష్యాలు ఉండటంతో ప్రత్యక్షంగా పాల్గొన్న వారందర్నీ అరెస్టు చేయడం ఖాయమని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలో అరాచకాలకు లెక్కే లేదు. ఒక్కరు కూడా నామినేషన్లు వేయలేకపోయారు. మాచర్ల మున్సిపాలిటీ మొత్తం ఏకగ్రీవం అయింది. జడ్పీటీసీలు ఏకగ్రీవం అయ్యాయి. మాచర్లలో పోలింగ్ అనంతర హింసపై ఈసీ తీవ్ర ఆగ్రగహంతో పోలీసు అధికారుల్ని సస్పెండ్ చేసింది. హింసకు కారణం అయిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించింది. రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి ఈసీకి చెప్పాలనుకున్నారు కానీ.. ఎమ్మెల్యే సోదరిలిద్దరూ అజ్ఞాతంలోకి పోవడం చర్చనీయాంశంగా మారింది. అరెస్టు



చేస్తారని వీరికి ముందుగా సమాచారం రావడంతోనే వెళ్లిపోయారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# విజయవాడ డివిజన్ పరిధిలో 14 రైళ్లు రద్దు

విజయవాడ: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిర్వహణ కోసం 14 రైళ్లు రద్దు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే ) తెలిపింది. మే 17 నుంచి జూన్ 4 వరకు వివిధ రోజుల్లో కొన్ని రైళ్లు రద్దు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. రాజమహేంద్రవరం-విశాఖపట్నం, మచిలీపట్నం-విశాఖ, తిరుపతి- కాకినాడ, గుంటూరు- విశాఖపట్నం, గుంటూరు- రాయగడ, విశాఖపట్నం-మహబూబ్‌నగర్, గుటూరు- విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లే 14 రైళ్లను రద్దు చేసినట్టు తెలిపారు. రద్దైన రైళ్ల వివరాలను రైల్వేశాఖ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు పేర్కొన్నారు.

# తెలంగాణలో పీజీ ఈసెట్ పరీక్ష వాయిదా

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ వ్యాప్తంగా ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూ హెచ్ నిర్ణయించింది. గ్రూప్-1, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల నేపథ్యంలో పీజీఈసెట్ పరీక్ష తేదీలను మారుస్తున్నట్టు ప్రకటించింది. జూన్ 6 నుంచి 9 వరకు జరగాల్సిన పీజీఈసెట్ను జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ప్రకటనలో పేర్కొంది. మరింత సమాచారం కోసం విద్యార్థులు ఉన్నత విద్యామండలి వెబ్ సైట్ని సందర్శించాలని తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూ హెచ్ నిర్ణయించింది.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**ఎస్.బి.ఆర్ పురంలో చిన్నారులకు నివాళులర్పించిన మంత్రి ఆర్.కె.రోజా**

చిత్తూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె రోజా వడమాలపేట మండలం ఎస్.బి.ఆర్ పురం గ్రామంలో చెరువులో నీట మునిగి మృతి చెందిన ముగ్గురు చిన్నారులకు శుక్రవారం మధ్యాహ్నం నివాళులు అర్పించారు. ఎస్.బి.ఆర్ పురం గ్రామానికి చెందిన డాక్టర్ బాబు విజయశాంతిల కుమార్తెలు ఉషిక, చరిత, రిషికలు స్థానిక శివాలయంలో పూజ కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ఆర్.కే రోజా చిన్నారుల మృతదేహాలకు పుష్పమాలతో నివాళులర్పించారు. బాధిత తల్లిదండ్రులు డాక్టర్ బాబు, విజయ దంపతులను పరామర్శించారు. డాక్టర్ బాబు కుటుంబానికి అండగా ఉంటామని, ఆర్థికంగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడానికి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కోరారు. ముగ్గురు చిన్నారుల మృతితో చలించిన మంత్రి ఆర్.కే.రోజా : ఎస్.బి.ఆర్ పురం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారుల మృతితో శోక సముద్రమైన ప్రజానీకానికి చూసి మంత్రి ఆర్.కే.రోజా చలించిపోయారు. ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు ఒకేసారి మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎవరికి ఇలాంటి క్షోభ కలగరాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు

**స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం క్షేత్రస్థాయి పర్యటనలకు సీఈవో మీనా**



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పోలింగ్ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రాథమిక విచారణ పూర్తిచేసింది. ప్రాథమిక విచారణకు సంబంధించిన నివేదికను సీఈవో కార్యాలయం కేంద్ర ఎన్నికల సంఘానికి పంపింది. ఆ నివేదిక ఆధారంగా ఈసీ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్నినియమించనుంది. కాసేపట్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఏడీజీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు కానుంది. కాగా హింసాత్మక ఘటనలపై ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో విచారణ మొదలుపెట్టినట్లు సమాచారం. రేపటిలోగా పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో చోటుచేసుకున్న ప్రతి ఘటనపైనా సిట్ ఈసీకి నివేదిక ఇవ్వనుంది. సిట్ నివేదిక ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలు తీసుకోనుంది. హింసాత్మక ఘటనలకు కారణమైన కొందరు కీలక నేతల అరెస్టులు జరిగే అవకాశం ఉంది. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న అలాగే కొందరు అభ్యర్థులతో అంటకాగిన పోలీసు అధికారులపైనా తీవ్ర చర్యలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఘటనలు చోటుచేసుకున్న నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గృహ నిర్బంధం చేశారు. ఆయా అభ్యర్థుల ఇళ్ల వద్ద సాయుధ పోలీస్ పికెట్లు ఏర్పాటుచేశారు. ప్రస్తుతమున్న బలగాలకు అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు మోహరించనున్నారు. ఇప్పటికే 20 కంపెనీల పారామిలిటరీ బలగాలు ఏపీకి చేరుకున్నాయి. హింసాత్మక ఘటనల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్ల వద్ద ఉన్న భద్రతను రెండంచెల నుంచి మూడంచెలకు పెంచారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా మూడంచెల భద్రత ఏర్పాటు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్ల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం సీఈవో క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లనున్నారు. తాజాగా విశాఖలో జరిగిన ఘటననూ సిట్ పరిధిలోకి తెచ్చే అంశంపైనా అధికారులు ఆలోచన చేస్తున్నారు. తాడిపత్రి ఘటనలో డీఎస్పీ చైతన్య తన హద్దులు దాటి వ్యవహరించారని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉంది. ప్రతి ఘటనపైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈసీ ఆదేశించింది. వివిధ ఘటనల్లో పోలీసు అధికారుల వైఫల్యం కనిపించడంతో ఇప్పటికే ఈసీ పలువురు అధికారులపై వేటు వేసింది.

## ఇక టీఎస్ స్థానంలో టీజీ

**● తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ ● వాహనాలకు మారనున్న రాష్ట్రం కోడ్**

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలలో రాష్ట్రం కోడ్ అబ్రివేషన్ మార్చడం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోడ్ టీఎస్ గా నిర్ణయించగా, అదే కొనసాగుతోంది. అయితే రాష్ట్రంలో గత డిసెంబర్ లో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం టిఎస్పేరును ఇజిగా మార్చాలని నిర్ణయించింది. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని డిసైడ్ చేశారు. రాష్ట్రంలో ఇకపై అన్ని ప్రభుత్వ సంస్థలు, ఏజెన్సీలు, అటానమస్ సంస్థలు సైతం తెలంగాణ కోడ్ ను టీఎస్ బదులుగా టీజీ వాడాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం రాత్ర ఉత్తర్వులు జారీ చేసింది.

## అధికారం కూటమిదే

తిరుమల... ఈసారి ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు ఉండి టీడీపీ అభ్యర్థి రాఘురామకృష్ణరాజు. తమ పార్టీకి 125 నుంచి 150 మధ్యలో సీట్లు రావచ్చని మనసులోని మాట బయటపెట్టారు. శుక్రవారం తిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించు కున్న ఆయన, మీడియాతో మాట్లాడారు. తామే అధికారంలోకి వస్తామని జగన్ మాటలపైనా ఆయన తనదైనశైలిలో వ్యాఖ్యానించారు. తాను స్వామి సన్నిధిలో చెబుతున్నానని, ఇది ముమ్మాటికీ నిజమన్నారు రాఘురామకృష్ణరాజు.

## ఆరోగ్యకరమైన అలవాట్లతో
# హైపర్ టెన్షన్‌కు చెక్

**వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన స్పెషల్ సియస్ కృష్ణ బాబు**

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజలలో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన పెంపొందించి వారిలో హైపర్టెన్షన్ (రక్తపోటు) నివారణకు కృషి చేస్తాం అని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖాధిపతులు , అధికారులు, వైద్య నిపుణులతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణ బాబు ప్రతిజ్ఞ చేయించారు. మంగళగిరి ఎపిఐఐసి భవనంలోని 6 వ ఫ్లోర్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో హైపర్టెన్షన్ కు చెక్ పెట్టొచ్చని ఈ సందర్భంగా కృష్ణ బాబు స్పష్టం చేశారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో రక్తపోటు నివారణకు అవసరమైన, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకునేందుకు, ప్రజలకు అవగాహనను పెంపొందించేందుకు తాము అందుబాటులో వున్న ప్రతి వేదికనూ ఉపయోగించుకుంటాం. పండ్లు, కాయగూరలు, ముడిధాన్యాలు, ఉప్పు తక్కువగా వుండే ఆహార పదార్థాల వినియోగంతో పాటు క్రమం తప్పని శారీరక వ్యాయామాలు కొనసాగించేలా వారిలో అవగాహన కల్పిస్తాం. ఈ ప్రతిజ్ఞ ద్వారా ప్రజలలో రక్తపోటును నివారించి వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు పునరంకితమవుతాం అని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అసాంక్రమిక వ్యాధులపై రూపొందించిన ఫ్లిప్



చార్టులను ఆయన ఆవిష్కరించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఎంఇ డాక్టర్ నరసింహం , డిహెచ్ డాక్టర్ పద్మావతి, ఏడీ డాక్టర్ అనిల్ కుమార్, ఎన్ హెచ్ఎం ఎస్పీఎం డాక్టర్ దుంపల వెంకటరవికిరణ్ , ఎస్సీడీ రాష్ట్ర నోడలాఫీసర్ శ్యామల, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE**

Do join us to learn more about Mutual Funds.

**Date and Venue:**

Sunday, 19th May 2024; 11:00 a.m. onwards.
at Royal County Hotel, YSR Statue, Royal County Road, Jammalamadugu - Proddatur Road, near Chowtapalli, Bollavaram, Proddatur - 516 360, Andhra Pradesh.
For registration, please contact: P Ashwin Kumar, Mobile: 77996 56678.

Registration is compulsory.
The registration time will be from 9:30 am to 5:30 pm.
No walk-ins will be allowed.

Azadi Ka Amrit Mahotsav | HDFC MUTUAL FUND BHAROSA APNO KA

**An Investor Education and Awareness Initiative**

Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs, if they are unsatisfied with the resolutions given by AMCs they may raise complaint through the SCORES portal on https://scores.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.

**Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.**

## ఏపీకి వర్ష సూచన

**● కొనసాగుతున్న ఆవర్తనం, ద్రోణి ● ఏపీలో నాలుగు రోజుల పాటు వర్షాలు ● రాయలసీమను ఆనుకుని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ● ఛత్తీస్ గఢ్ నుంచి కొమోరిన్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కొన్ని ప్రాంతాల్లో వాతావరణం చల్లబడింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి కారణంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తుండడమే అందుకు కారణం. ఏప్రిల్ నుంచి మే రెండో వారం వరకు మండుటెం దలతో అల్లాడిపోయిన ప్రజలు, గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఓ మోస్తరు వర్షాలతో సేదదీరుతున్నారు. తాజాగా, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) రాష్ట్రానికి వర్ష సూచన చేసింది. ఏపీలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించింది. రాయలసీమను ఆనుకుని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం కొనసాగుతోందని, అదే సమయంలో ఛత్తీస్ గఢ్ నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉన్నట్టు తెలిపింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు, తిరుపతి, అనంతపురం, అన్నమయ్య, సత్యసాయి, చిత్తూరు, నంద్యాల, వైఎస్సార్ కడప, కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీఎస్డీఎంఏ వివరించింది. కోనసీమ, కృష్ణా, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, పల్నాడు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

### వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ కి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. వైసీపీ కేబినెట్లో ఉన్న మంత్రులందరూ ఓడిపోతారని తెలిపారు. ఆ పార్టీకి ఘోర పరాజయం తప్పదన్న ఉమా జగన్రెడ్డి మాటల్లో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వైసీపీ కార్యకర్తలు, ప్రజలను మభ్యపెట్టేందుకు సజ్జల ప్రయత్నిస్తూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. జగన్ లండన్ పారిపోతున్నారు. పెద్దిరెడ్డి పీఎల్ఆర్ కంపెనీ వాహనాలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. వైసీపీ సోషల్ మీడియా దుకాణం సర్దుకుని సజ్జల భార్గవ్ హైదరాబాద్ వెళ్లిపోయాడని దుయ్యబట్టారు. భారీ మెజారిటీతో కూటమి అధికారంలోకి రావటం ఖాయమని స్పష్టం చేశారు.

## అధికారులంతా వైసీపీకే కొమ్ముకాశారు



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : తాజా ఎన్నికల్లో అధికారులెవరూ తమకు సహకరించలేదని నెల్లూరు జిల్లా ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. వారంతా వైసీపీకే కొమ్ముకాశారని ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన బందోబస్తు ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యాత్మక మండలం మర్రిపాడులో ఒకటి నుంచి పది పోలింగ్ కేంద్రాల్లో నాటుబాంబుల సంస్కృతి ఉందని, అలాంటి చోట్ల మహిళా కానిస్టేబుళ్లను నియమించారన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే తప్ప భద్రత గురించి పట్టించుకునే నాథుడే లేడని దుయ్యబట్టారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ ఏజెంట్లను అప్రమత్తం చేసి వేల ఓట్లు రిగ్గింగ్ కాకుండా అడ్డుకున్నామన్నారు.

జూన్ 4న వెలువడే ఫలితాల్లో కూటమి ప్రభుత్వమే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్కు ప్రజల సంక్షేమం పట్టదు..మేకవన్నె పులిలా తిరిగారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని ప్రత్యక్షంగా చెప్పాను. జగన్ రాష్ట్రాన్ని దోపిడీ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రాజ్యాంగ విరుద్ధమైనది. పాలనానుభవం కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.

## అధికార మార్పు తథ్యం..
## అక్రమార్కులకు శిక్ష ఖాయం

**మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని, ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి కట్టడి చేయాలని ఆదేశించందని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్జీటీ ఆదేశించినా ఇసుక తవ్వకాలు ఆగడం లేదని విమర్శించారు. ఇసుకను దోచుకుని తాడేపల్లి ప్యాలెస్కు రూ. 40 వేల కోట్లు తరలిస్తున్నారని ఆరోపించారు. డీఎమ్మీ, పెద్దిరెడ్డి కనుసన్నల్లో ఇసుక దోపిడీ జరుగుతోందన్నారు. ఇసుక దోపిడీపై దున్నపోతు మీద వర్షం పడినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. సుప్రీం హెచ్చరించిన పట్టించుకోని అధికారులు నేడు కూడా ధవళేశ్వరం వద్ద అక్రమ తవ్వకాలు చేపట్టారని మండిపడ్డారు.



జగన్ రెడ్డి తాబేదారులు ఎక్కడికి పారిపోలేరని, తిన్నది నిలబెట్టి కక్కిస్తామని హెచ్చరించారు. తొత్తులుగా వ్యవహరిస్తూ దోపిడీకి సహకరించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అధికార మార్పు తథ్యం. అక్రమార్కులకు జైలు శిక్ష ఖాయమని నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు.

### దుర్మార్గపు పాలన అంతం కావాలని ఓటు వేశారు

**బోండా ఉమమహేశ్వరరావు**

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందని 15 సర్వేలు చెప్పాయని, విజయవాడలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఐప్యాక్ వద్ద ఓదార్పు యాత్ర చేశారని, బయటికు వచ్చి ఏడవలేక నవ్వుతూ మొత్తం, గెలుస్తున్నామంటూ మాట్లాడుతున్నారని టీడీపీ సీనియర్ నేత బోండా ఉమమహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం విజయం సాధిస్తే వైసీపీని మూసేస్తామని ప్రకటించాల్సిన బాధ్యత జగన్పై ఉందని అన్నారు. వైసీపీ పాలనలో ఈ వర్గం బావుందని చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ఈ దుర్మార్గపు పాలన అంతం కావాలని ప్రజలు ఓటు వేశారన్నారు.

AU SMALL FINANCE BANK

**Registered Office :** 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
**www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **24 May 2024 between 11:00 AM - 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**


**ADDANKI** - 23660001459988 23660001460045 | **AKIVIDU** - 23660001405711 24660000058998 | **ALLAGADDA** - 23660001388341 23660001410031 23660001429225 23660001438878 24660000068869 24660000156294 24660000583759 | **AMALAPURAM** - 23660001449777 23660002398064 | **ANAKAPALLE** - 23660001378000 23660001451443 23660001455915 23660001607491 23660002030848 24660000075455 | **ANANTHAPUR** - 23660001356662 23660001402036 23660001412717 23660001423686 23660001434775 23660001451683 23660001459678 23660001459708 23660001477693 23660001487764 23660001545626 24660000052339 | **BHAVANIPURAM-VIJAYAWADA** - 23660001418146 23660001419044 23660001469329 | **BOBBILI** - 23660001367031 23660001942109 23660001944795 23660002010526 | **CHIRALA** - 23660001354715 23660001367401 | **CHITTOOR - CB ROAD** - 23660001452081 23660001512099 | **DARSI** - 23660001438458 | **GUNTAKAL** - 23660001444056 23660001444536 23660001630836 23660001990757 | **GUNTUR ARUNDALPET** - 23660001456233 23660001943767 23660002209533 | **GUNTUR RUB** - 23660001358318 | **JANGAREDDIGUDEM** - 23660001411799 23660001435533 23660001435563 23660001435573 24660000161734 | **KADAPA** - 23660001442140 | **KAKINADA SURYARAO PETA** - 23660001358388 23660001408195 23660001528959 23660001741157 23660001830280 | **KALYANDURG** - 23660001398632 23660001999721 23660002043033 | **KANIGIRI** - 23660002034491 | **KAVALI** - 23660001939925 | **KOVUR** - 23660001365234 23660001372831 23660001395607 23660001450694 | **KURNOOL** - 23660001354625 23660001367091 23660001373219 23660001430933 23660001433257 23660001456243 | **MADANAPALLI-CTM ROAD** - 23660001516962 23660002295858 24660000430868 | **MULAKALACHERUVU** - 23660001389399 23660002023792 | **MURALI NAGAR-VISAKHAPATNAM** - 23660001354525 23660001363258 23660001394039 23660001411069 23660001427419 23660001454517 23660001459098 23660001857679 | **NAIDUPETA** - 23660000257405 23660001432479 23660002138175 24660000059826 | **NANDIGAMA** - 23660001453569 23660001947600 | **NANDYAL** - 23660001394399 23660001446543 | **NARASANNAPETA** - 24660000054705 24660000095067 | **NELLORE-BV NAGAR** - 23660001429625 23660001455165 23660001481795 23660001509125 | **NUZVID** - 23660001422378 23660001449647 | **ONGOLE** - 23660002162729 23660002343879 23660002386597 24660000030161 24660000263002 | **PALACOLE** - 23660001361162 23660001366823 23660001415992 | **PEDDAPURAM** - 23660001433217 | **PIDUGURALLA** - 23660001375885 23660001997514 | **PONNUR** - 23660001423956 23660001554639 23660001614537 23660001656807 23660002017423 24660000013614 | **RAJAM** - 23660001407097 23660001410161 23660001738563 23660001977403 23660002342031 23660002352162 24660000160865 | **RAJANAGARAM** - 23660001445824 23660002136829 24660000059916 24660000067851 24660000073379 | **RAMANAYYAPETA-KAKINADA** - 23660001424714 23660001448349 | **REPALLE** - 23660001468441 | **SUJATHA NAGAR-ONGOLE** - 23660001360673 23660001558592 23660002380028 | **TADPATRI** - 23660001790173 23660001974988 23660002009859 24660000094839 24660000128357 | **TANUKU** - 23660002015277 23660002364949 | **TUNI** - 23660000629346 23660001397783 23660001403594 23660001407507 23660001417138 23660001450194 23660001497365 23660001755701 23660001825030 23660002026876 24660000059386 | **VIJAYAWADA PATAMATA** - 23660001402426 23660001415562 23660001433767 23660001458940 23660001988662 23660002351353 24660000032937 24660000079198 24660000079918 24660000121600 24660000302030 | **VINUKONDA** - 23660001978521 24660000071963 | **VISAKHAPATNAM DWARAKANAGAR** - 23660002386337 24660000168701 | **VIZIANAGARAM** - 23660000774342 23660001422558 24660000007155 | **YEMMIGANUR** - 23660000484277 23660001976364 23660001991165 24660000067241 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited

## ఎన్నికల కమిషన్ ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకురావాలి

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఏపీ ప్రభుత్వాన్ని టీడీపీ నేత రవీంద్రకుమార్ కోరారు. ఒకవైపు ఈసీ రాష్ట్ర ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా మరోవైపు అధికార పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కొందరు స్థానిక పోలీసులు ఇంకా సహకారం అందిస్తున్నారని చెప్పారు. తాడిపత్రితో తనకు సంబంధం లేకపోయినా రాజంపేట డీఎస్పీ చైతన్య చేస్తున్న అక్రమ దాడులపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పందించి వెంటనే తగిన యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలింగ్ రోజు నుంచి అనేక ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా కేవలం మూడు నాలుగు ప్రాంతాల్లోనే అల్లర్లు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో కూడా తెలుగుదేశానికి ఓటు వేశారని వైసీపీ రౌడీ మూకలు దాడులు చేస్తున్నారు. వారిపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేయడంతో సరిపెట్టకుండా ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇచ్చిన చాలా ఫిర్యాదులపై ఈసీ సమయానుకూలంగా స్పందించి ఉంటే కొంత వరకు వైసీపీ దౌర్జన్యాన్ని నివారించగలిగే వారని తెలిపారు. రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరపడంలో



అధికార యంత్రాంగం విఫలం అవ్వడానికి కారణమన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ విషయంలో పలు అంశాల్లో సీఎస్ ద్వారా జోక్యం చేసుకోవడమేనని చెప్పారు. పల్నాడు జిల్లాలో మారణాయుధాలతో అధికార వైఎస్సార్సీపీ నేతలు, గూండాలు నడిరోడ్డుపై పరేడ్ చేసినా, దాడులు చేస్తారనే సమాచారం ఇచ్చినా పోలీసు యంత్రాంగం, ఉన్నతాధికారులు స్పందించపోవడం అంటే ప్రభుత్వమే హింసను ప్రోత్సహించినట్లుగా కనిపిస్తోందన్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు పల్నాడులో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతోపాటు కేంద్ర బలగాల సంఖ్య పెంచాలని కోరారు. పల్నాడు, తిరుపతి, తాడిపత్రి తరహా హింసాత్మక ఘటనలు, తెలుగుదేశం కార్యకర్తలు, సానుభూతి పరులపై దాడులు విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని కనకమేడల రవీంద్రకుమార్ కోరారు.

## సేవలందించని ప్రభుత్వ వైద్యులపై
## క్రమశిక్షణా చర్యలు

**● ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ ● జూన్ 15లోగా స్పందించకపోతే శాఖాపరమైన చర్యలు ● ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి**

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఇన్ సర్వీస్ కోటా కింద పీజీ కోర్స్ లు పూర్తి చేసిన ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదేళ్ళపాటు ప్రభుత్వ ఆస్పత్రులలో సేవలు అందించాల్సి ఉండగా కొంతమంది ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించారని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్ సర్వీస్ వైద్యులు పీజీ కోర్స్ లలో చేరే సమయంలో ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఐదేళ్లపాటు ప్రభుత్వానికి సేవలందించాల్సి ఉందని ఆమె వివరించారు. ఈ షరతును అమలు చేయడంలో విఫలమైతే వారు రూ.20 లక్షలతో పాటు ప్రభుత్వం చెల్లించిన జీత భత్యాలను తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు . ఈ నిబంధనలను ఉల్లంఘించిన వైద్యులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందనా లేదని తెలిపారు. నోటీసులందుకున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్లు జూన్ 15వ తేదీలోగా స్పందించని ఎడల వారిపై అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఎవరెవరికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్న వారి వివరాల్ని వెబ్ సైట్లలో అందుబాటులో ఉంచామని ఆమె వివరించారు.

### వైసీపీ గూండాలకు రోజులు దగ్గరపడ్డాయి

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ గూండాలకు రోజులు దగ్గర పడ్డాయని, కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసిన వారిపై దాడులు చేస్తారా? ఫ్యామిలీ ఇష్యూ అంటూ పోలీసులు కేసును డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజక వర్గం కూటమి అభ్యర్థి విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ కంచరపాలెం పోలీసు స్టేషన్ ఎస్ఐ కేసును పక్కదారిన పట్టిస్తున్నారని, వైసీపీ గూండాలకు పోలీసు వ్యవస్థ సపోర్టు చేస్తోందని మండిపడ్డారు. ఈ ఘటనతో పోలీసు వ్యవస్థ సిగ్గుతో తల దించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ విషయంలో సీపీ మీద తప్ప వేరే ఎవరిమీద తమకు నమ్మకం లేదని, సీపీ అపాయింట్ మెంట్ కోరామని అన్నారు.

# హద్దులు లేని అరాచకం!

- ఓటు హక్కును అడ్డుకోవడం క్షంతవ్యం కాదు
- ఐదేళ్లలో ప్రతి రంగాన్ని, వ్యవస్థను సర్వనాశనం
- విధ్వంస పాలనకు చరమగీతం పాడటం ఖాయం
- అరాచక, ఆటవిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా లక్షలాది ఓట్లు
- హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం, గోబెల్స్ ప్రచారం పెరిగింది



మన్నవ సుబ్బారావు
9949777727

ప్రజాస్వామ్యం ఘొల్లుమన్నది.. బడుగు, బలహీనవర్గాలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఎన్నికల క్రతువులో పాల్గొని తమకు నచ్చిన పార్టీలకు, వ్యక్తులకు ఓటు వేసే అవకాశాన్ని కాలరాసే ప్రయత్నాలను ధీటుగా తిప్పికొట్టారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం లేకుండా వైసీపీ ప్రభుత్వం తీవ్రమైన రాజ్య హింసకు పాల్పడింది. ప్రజాస్వామ్యానికి ఊపిరిలాంటి అత్యంత కీలకమైన ఓటు హక్కును అడ్డుకోవడం క్షంతవ్యం కాదు. జగన్ రెడ్డిని ఓటమి భయం వెన్నాడుతోంది. దీంతో ఏం చేయాలో పాలుపోక తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారు. ఓటమికి సాకులు వెతుక్కుంటున్నారు. మే 13న రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు మరో 18 రోజుల సమయం మాత్రమే ఉంది. ఏపీలో అరాచక, ఆటవిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా లక్షలాది మంది ఓటర్లు దేశ విదేశాల నుంచి తరలివచ్చారు. ఈ రాష్ట్రం బాగు పడాలంటే జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపడమే ఏకైక మార్గం అని భావించిన ప్రజలు ఉదయం ఐదు గంటల నుంచి అర్ధరాత్రి వరకు క్యూలో నిలబడి ఓటు వేశారు. ఇవి ప్రభుత్వ మార్పిడికి స్పష్టమైన సంకేతాలు. ఐదేళ్లలో ప్రతి రంగాన్ని, వ్యవస్థను జగన్ రెడ్డి సర్వనాశనం చేశారు. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిగా చేశారు. అరాచక పాలనకు అంతులేకుండా పోయింది. రాష్ట్రంలో పోలీసులు యథేచ్ఛగా తమ విశ్వం ఖలత్వాన్ని ప్రదర్శించారు. జగన్ రెడ్డి నియంతృత్వ పోకడలతో ప్రజా స్వామ్యం అపహాస్యం పాలైంది. ప్రజల హక్కులను హరించారు, ప్రజా ఉద్యమాలను అణచివేశారు. ఉద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాలను అణగదొక్కారు. విధ్వంస పాలకుడికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు అన్ని ప్రాంతాల నుంచి ఒక ఉద్యమంలా పోరుబాట పట్టారు. తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81.86 శాతం ఓటింగ్ నమోదైంది. 2014తో పోలిస్తే ఇది 3.45 శాతం పెరిగింది. 2019తో పోలిస్తే 2.09 శాతం పెరిగింది. ఇంత పెద్దఎత్తున ఓటింగ్ పెరగడం ప్రభుత్వంపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా రికార్డు స్థాయిలో 4,44,218 నమోదయ్యాయి. జూన్ 4న వెలువడే ఫలితాలు రాష్ట్ర దిశా, దశను మారుస్తాయి. వైఎస్సార్ పార్టీకి కోలుకోలేని దెబ్బతగలడం ఖాయం. రాష్ట్రంలో ఆ పార్టీకి మనగడ కూడా ఉండదు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం, గోబెల్స్ ప్రచారం, సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిని అణచివేయడమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగింది. 151 సీట్లతో ప్రజలు అధికారం ఇస్తే ముఖ్య మంత్రి చేతకానితనం వల్ల రాష్ట్రం నాశనమైంది. రూ.13లక్షల కోట్ల అప్పులు తెచ్చి రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేశారు. రాష్ట్ర ప్రజల నెత్తిన తలసరి రూ.10లక్షల అప్పు మోపారు. ఎన్నికల సమయంలో పల్నాడు, రాయలసీమ ప్రాంతాల్లో వైకాపా గూండాలు హింసకు పాల్పడి టీడీపీ నేతలను తీవ్రంగా గాయపరిచారు. ఈవీఎంల అపహరణకు యత్నిం చారు. ఓటర్లను అనేక ప్రలోభాలతో లోబర్చుకునే ప్రయత్నాలు జరి గాయి. అనేక రూపాల్లో భయభ్రాంతులకు గురి చేసినా ఓటర్లు జంకు, బొంకు లేకుండా నిర్భీతిగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనేక చోట్ల వైసీపీ గూండాలను ప్రతఘటించి ప్రజాస్వామ్యాన్ని కాపాడారు. మాచర్ల నియోజకవర్గం రెంటాల గ్రామంలో ఏజెంట్ గా ఉన్న మంజులపై గొడ్డలితో దాడిచేసి తీవ్రంగా గాయపర్చినా పోలింగ్ కేంద్రం నుంచి కదలకుండా ధైర్యంగా నిలబడ్డారు. తెనాలి పట్టణంలో ఎమ్మెల్యే అనుచరులతో పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించే క్రమంలో సుధాకర్ అనే ఓటరు ప్రశ్నించినందుకు అతనిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. వాటన్నింటిని తిప్పికొట్టారు. ప్రజాచైతన్యానికి ఇవన్నీ అద్దంప డుతున్నాయి. ఓడిపోవడం ఖాయమని భావించిన వైసీపీ రౌడీ మూకలు.. మాచర్ల, గురజాల, నర్సరావుపేట, చంద్రగిరి, తాడిపత్రి నియోజకవర్గాల్లో టీడీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులకు పాల్పడ్డాడు. చంద్రగిరిలో పులివర్తి నాని తిరుపతిలోని మహిళా విశ్వవిద్యాలయం నుంచి బయటకు వస్తుండగా వైసీపీ గూండాలు రాడ్లు, సుత్తులతో దాడికి పాల్పడ్డారు. పులివర్తి నానితోపాటు, అతని అనుచరులకు తీవ్ర గాయాలయ్యాయి.

పట్టపగలే పులివర్తి నానిపై దాడిచేసి హతమార్చేందుకు యత్నించారు. వైసీపీ మూకల దాడిని ఖండిస్తూ నిరసన చేపట్టిన టీడీపీ కార్యకర్తలపై మీడియాపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ఆ వ్యవస్థ దిగజారుడుతనానికి నిదర్శనం. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు మోహిత్ రెడ్డిలే దాడికి పురికొల్పారు. మోహిత్ రెడ్డి టీడీపీ నాయకులపై దాడికి ప్రోత్సహించినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పులివర్తి నాని గన్ మెన్ గాలిలోకి కాల్పులు జరపకుండా ఉండివుంటే పట్టపగలే ఆయనను హత్య చేసేవారు. తాడిపత్రిలో వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి టీడీపీ నాయకుల ఇళ్లపై దాడులకు పాల్పడ్డారు. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు బీభత్సం సృష్టించారు. కారంపూడిలో టీడీపీ కార్యాలయాన్ని, నాయకులు, కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేశారు. గురజాల, నర్సరావుపేట నియోజకవర్గాల్లో వైసీపీ మూకలు రెచ్చిపోయాయి. మాచర్ల, గురజాల, నర్సరావుపేట, చంద్రగిరి, తాడిపత్రి నియోజకవర్గాలలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. తాడిపత్రిలో డీఎస్పీ చైతన్య టీడీపీ నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డిని గృహనిర్బంధం చేశారు. జేసీ ఇంటితో పాటు ఆ చుట్టుపక్కల ఇళ్లలో నిద్రిస్తున్న టీడీపీ సానుభూతిపరుల ఇళ్లపై సైతం విరుచుకుపడ్డారు. అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో హఠాత్తుగా దాడిచేసి చితకబాదారు. ఇంట్లోని పనిమనుషుల్ని కూడా ఎత్తుకెళ్లారు. కిరణ్ అనే ఎస్సీ వర్గానికి చెందిన దివ్యాంగుడి తలపై డీఎస్పీ చైతన్య లాఠీతో బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. కిరణ్ పరిస్థితి విషమంగా ఉంది. రాజంపేటలో పనిచేస్తున్న చైతన్యను బందోబస్తు కారణంతో తాడపత్రికి తీసుకువచ్చి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై విరుచుకుపడ్డారు. సాక్ష్యాలు లేకుండా చేసేందుకు సీసీ కెమెరాలను పగులగొట్టారు. అతనిని వెనక్కి పిలిపించి పోలీసు అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. అతడిని సస్పెండ్ చేయడం ద్వారానే బాధితులకు న్యాయం జరుగుతుంది. పల్నాడులో పిన్నెల్లి సోదరుల అరాచకాలకు ఏకంగా 144 సెక్షన్ విధించాల్సిన దుస్థితి ఏర్పడింది. మరోవైపు ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ అనుచరులపై వైసీపీ నేతలు రాడ్లతో దాడికి పాల్పడ్డారు. ఇలా అనేక చోట్ల టీడీపీ నేతలు, కార్యకర్తలపై దమనకాండ సాగించారు. పలువురు నేతనలను గృహనిర్బంధం చేశారు. ఈ ఎన్నికల్లో కనీసం తమకు డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదనే భయంతో వైసీపీ నేతలు కలవరానికి గురవుతున్నారు. దీంతో పేట్రేగిపోతున్నారు. జగన్ రెడ్డి గూండాల చేతుల్లో పోలీసులు కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఇష్టానుసారంగా వాటిని ఉల్లంఘించారు. పోలింగ్ అనంతరం చోటుచేసుకున్న హింసాకాండపై ఎన్నికల సంఘం కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్వయంగా వచ్చి కేంద్ర ఎన్నికల సంఘం ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. వైసీపీ నాయకులు హింసను ప్రేరేపించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారని తెలిసి కూడా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. వైసీపీకి మేలుచేసే విధంగా నిస్సిగ్గుగా సీఎస్ జవహర్ రెడ్డి వ్యవహరించారు.

ఓట్ల నమోదు, తొలగింపుల మొదలు చివరకు ఓటు హక్కు వినియోగం వరకు అన్ని స్థాయిల్లో కూడా పాలకపక్షం అడ్డదారులు తొక్కేందుకు మొగ్గు చూపింది. ఓటు హక్కు ఊపిరి తీసి డబ్బు, అధికారం, హింసతోటే నెగ్గాలనే ఆలోచనతో అక్రమంగా కొల్లగొట్టిన ప్రజల డబ్బును తిరిగి వారికే పంచుతూ, ప్రభుత్వ మద్యం మత్తులోనే ఓటర్లను ఉంచాలనుకున్నారు. డబ్బు, మద్య పనిచేయని చోట్ల హింసకు పాల్పడ్డారు. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలంటే కుట్రలు, కుతంత్రాలు తప్ప మరోమార్గం కనిపించలేదు. తన చెప్పుచేతల్లో ఉండే అధికారులను ఎన్నికల ప్రక్రియలోకి చొప్పించి అడుగడుగునా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు. వీటన్నింటిని ప్రతిఘటిస్తూ మార్పు కోరుతూ ఓటరు తన చైతన్యాన్ని ప్రదర్శించారు. ఊహించని ప్రతిఘటనలు, వెల్లివిరిసిన చైతన్యం ప్రజాస్వామ్యాన్ని కాపాడాయి. జగన్ రెడ్డి ప్రభుత్వానికి నిండా నూరేళ్లు నిండాయి. ఓటర్లు కొంగొత్త ఆశలతో కూటమికి స్వాగతం పలుకుతున్నారు.

## ఓటర్ల మనోగతం ఎలా ఉందో..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ, తెలంగాణలో లోక్‌సభ.. మరి కొన్ని చోట్ల నేడు పోలింగ్ జరగనుంది. ముఖ్యంగా ఆంధ్రాలో ఎవరికీ మెజారిటీ వస్తుంది అనే విషయంపై, ఎవరు ముఖ్యమంత్రి అవుతారు అనే అంశంపై ఆసక్తి కర చర్చ జరుగుతోంది. వివిధ సర్వేలలో మెజారిటీ ఎవరికీ తోచిన విధంగా వారు చెబుతున్నారు. ప్రసార సాధనాల ద్వారా ఏ పార్టీ వాళ్ళు అయినా కొంత మందితో చెప్పించి వాళ్ళకు అనుగుణంగా చెప్పిస్తూ ఉంటారు అనే ఒక అపప్రథ ఉంది. అసలు ఓటర్ల మనోగతం ఎలా ఉందో ఎవరూ చెప్పలేక పోతున్నారు. అన్ని పార్టీలకు జనాలు బాగానే వస్తున్నారు. జనాన్ని చూసి పార్టీ వాళ్ళు మోసపోకూడదు. ఇక్కడ జనాలు ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో తెలియడం లేదు. నాయకుడిని చూడటం లేదు, పార్టీని చూడటం లేదు. మేము ఓటు వేస్తాం అయితే మాకు ఎంతయిస్తారు అని బాహాటంగానే అడుగుతున్నారు. ఏ పార్టీ వాళ్ళు ఎక్కువ డబ్బు ఇస్తే వాళ్ళకే మా ఓటు అని చెబుతున్నారు. పార్టీ బృందం వాళ్ళు కూడ ఒకచోట ఇచ్చి, మరొక చోట ఇవ్వకుండా తమ జేబులో వేసుకుంటున్నారు. మీరేమి మాకు డబ్బులు ఇచ్చినారా అని గద్దించి అడిగే వాళ్ళు ఉన్నారు.

మొత్తానికి నేడు రాజకీయం ఆంతా డబ్బు చుట్టూ తిరుగుతోంది. అందుకే అవినీతి పెరిగిపోయింది. ఒక విధంగా డబ్బు ఇచ్చే అలవాటు రాజకీయ పార్టీ వాళ్ళే జనాలకు అలవాటు చేశారు. ఒకప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసే వారు. నేడు అది లేదు. రహస్యంగా ఓటు స్లిప్ ఇచ్చినట్లే ఇచ్చి డబ్బు ముట్ట జెప్తుచున్నారు. డబ్బును తిరస్కరించిన వాళ్ళను గుర్తు పెట్టుకుని వెదిస్తున్నారు. డబ్బు తీసుకున్న వాళ్ళు మాత్రం మా ఇంటిలో అన్ని ఓట్లు ఉన్నాయి. ఇన్ని ఓట్లు ఉన్నాయి అని అడిగి మరి ఇప్పించుకునే వాళ్ళు ఉన్నారు. ప్రతి ఇంటికి డబ్బు ముట్టాలి అని రాజకీయనాయకులు చెబితే, వారి క్రింది స్థాయి వాళ్ళు కొంత మందికి ఇచ్చి మిగతాది వాళ్ళు జేబులో కుక్కుకుంటున్నారు. దాని వల్ల వాళ్ళు కోటీశ్వరులు అవుతున్నారు. ఒక వేళ ఏ పార్టీ అయినా అధికారం లోకి వస్తే సామాన్యునికి ఏమి ఒరగదు. అందుకే కొంత మంది ఎవరు వచ్చినా మా పని మాకు తప్పదు అని నిర్వేదంగా మాట్లాడుతారు. ఈ రోజుల్లో జనాలకు కావాల్సింది డబ్బు కాదు. విద్యా, వైద్యం, మౌలిక సౌకర్యాలు బాగా ఉంటే చాలు. ఒక్క వృద్ధాప్య పింఛన్, దివ్యాంగులకు పింఛను ఇస్తే సరిపోతుంది. మరేమి వద్దు. సంక్షేమ ప్రభుత్వం అంటే పెంచిన ధరలు తగ్గించాలి. పబ్లిక్‌కు బాగా అవసరమైన రవాణా, కరెంటు బిల్లులు పెంచకుండా అందరికీ ఆమోదయోగ్యమైన ధరలు నిర్ణయించాలి.

పరిశ్రమలు రప్పించి ఉద్యోగ కల్పన కల్పించాలి. కేవలం అందమైన ప్రకటనలు ఇచ్చి, కొన్ని నిబంధనలు పెట్టి రాకుండా చేయకూడదు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లబ్ధి అందాలి. మీకు సొంత ఇళ్ళు ఉంది, కారు ఉంది రెండు, మూడు మీటర్లు ఉన్నాయి అని ఉండకూడదు. ఒక వేళ వ్యవసాయ భూమి ఉంటే పది ఎకరాలు లోపు వారికి అని నిబంధన ఉండాలి. ఊహు ఇవేవి ప్రభుత్వాలు చేయవు. ఎన్నికల ముందు పలు హామీలు ఇస్తాయి. తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు. ఇదంతా గత ప్రభుత్వ తాలుక నిర్వాకమే అని చేతులు ఎత్త కూడదు. ప్రభుత్వ ఉద్యోగం చేయని వారు అందరూ పేదలే అని ప్రభుత్వ అభిప్రాయం. అటువంటప్పుడు ఇక నిబంధనలు ఎందుకు. ఇంటిటీ సర్వే చేసి ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు ఉన్నారో తెలుసుకోవచ్చు ఇవ్వన్ని ఎవరు నియ మబద్ధంగా, చిత్తశుద్ధి గా చేయరు. అందుకే ఓటర్లు డబ్బు డిమాండ్ చేస్తారు. డబ్బు ఉన్న వాళ్ళు, బాగా ఖర్చు పెట్టె వాళ్ళు మాత్రమే గెలుస్తారు. మొత్తానికి ఓటరు మనోగతం ఎలా ఉందో ఎవరూ చెప్పలేరు. ఆ క్షణం లో ఏ పార్టీకి బటన్ నొక్కుతాడో ఏమో, కొంత మంది ఒక పార్టీకి బటన్ నొక్కబోయి మరో పార్టీకి బటన్ నొక్కవచ్చు. కాబట్టి ఓటరు మనోగతం ఎవరూ చెప్పలేరు. సర్వేలు అన్నీ భూటకమే. చివరికి గెలిచేది డబ్బా, ఓటరా అనేది అతి త్వరలో తెలుస్తుంది.

# తెలంగాణలో గెలుపు... ఎవరిది?

- సర్వ శక్తులు ఒడ్డిన కాంగ్రెస్, బి.ఆర్.ఎస్., బి.జె.పిలు
- తామే విజయదుందభి మోగిస్తామని నేతల ధీమాలు
- లోలోపల కమ్ముకున్న ఓటమి భయం నీడలు
- లెక్కలు... కూడికలు తీసివేతలు చూసుకుంటున్న అభ్యర్థులు
- ఎన్నికలు ముగిసినా ఆగని పరస్పర ఆరోపణలు ప్రత్యారోపణలు

గుర్రం రాంమోహన్‌రెడ్డి
7981018644

ఎన్నికల సమరంలో తామే విజయదుందుభి మోగిస్తామని ప్రధాన రాజకీయ పార్టీలు గట్టి ధీమాతో ఉన్నాయి. కురుక్షేత్ర సమరాన్ని తలపించిన లోకసభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బి.ఆర్.ఎస్., బి.జె.పి. పార్టీలు సర్వ శక్తులు ఓడ్డాయి. ఓటర్లు తమకు బాసటగా నిలిచారని ఆయా పార్టీ భావిస్తూ తమ విజయం ఇక నల్లేరు మీద నడకే అన్న యోచనలో ఉన్నాయి. నువ్వా.. నేనా అన్నట్టుగా సాగిన సార్వత్రిక పోరులో జయకేతనం ఎగర వేస్తామని ధీమాతో ఉన్నాయి. ఏ పార్టీ ఎన్నీ సీట్లు సాధిస్తుంది... ఏ పార్టీ పరజయం చవి చూడాల్సి వస్తుందో అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 3 కోట్ల 32 లక్షల 16 వేల 348 మంది ఓటర్లు ఉండగా, లోకసభ ఎన్నికల్లో మాత్రం 2 కోట్ల 24 లక్షల 806 మంది ఓటర్లు ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఒక కోటి 11 లక్షల 91 వేల 542 మంది ఓటర్లు ఓటుకు దూరంగా ఉన్నారు. ఓటింగ్ సరళిని విశ్లేచించుకుంటూ గెలుపు ధీమాతో ఉన్నప్పటికి లోలోపల భయం నీడలు కమ్ముకున్నాయి. 2024 లోకసభ స్థానాల్లో ఓటింగ్ శాతంను పరిశీలిద్దాం. లోకసభ పోరు ముగిసిన నేపద్యంలో ఆయా పార్టీల నాయకత్వం, అభ్యర్థులు లెక్కలు... కూడికలు తీసివేతలు చేస్తూ ఓట్ల లెక్కలు గడుతూ విజయ తీరాలకు చేరుతామని కాగ్రెస్, బి.ఆర్.యస్., బి.జె.పి. ఒక అంచనాకు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సి.పి.ఐ. బాసటగా నిలువగా, బి.ఆర్.ఎస్. బి.జెపి. పార్టీలు ఓంటరిగా ఎన్నికల గోదాలోకి దిగాయి. తెలంగాణలోని 17 లోక సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర స్థాయిలో 66.3 శాతం పోలింగ్ నమోదు అయింది. అత్యధికంగా ఖమ్మంలో లోకసభ స్థానంలో 76.09 శాతం ఓటింగ్ నమోదు అయింది. భువనగిరి లోక సభ స్థానంలో 76.78 శాతం ఓటింగ్ నమోదు అయి రెండవ స్థానంలో నిలిచింది.

మెదక్‌లో 75.09 శాతం ఓటింగ్ నమోదు అయి మూడవ స్థానంలో నిలువగా, చివరి స్థానంలో హైదరాబాద్ నిలిచి 48.48 శాతం ఓటింగ్ నమోదు అయింది. నాగర్కర్నూల్, వరంగల్, పెద్దపల్లి (ఎస్సీ) అధిలాబాద్, మహబూబాబాద్ (ఎస్టీ) రిజర్వు స్థానాలు కాగా, మిగత స్థానాలు జనరల్ అభ్యర్థులు తలపడ్డారు. 2019లో జరిగన లోకసభ ఎన్నికల కంటే ఈ నెల 13న జరిగిన ఎన్నికల్లో 3 శాతం ఓటింగ్ పెరిగింది. అదిలాబాద్ 74.03, పెద్దపల్లి, 67.87, కరీంనగర్, 72.54, నిజామాబాద్ 71.92, జహీరాబాద్ 74.63, మెదక్ 75.09, మల్కాజిగిరి 50.78, సికింద్రాబాద్ 50.78, హైదరాబాద్ 48.48, చేవెళ్ళ 56.5, మహబూబ్‌నగర్ 72.43, నాగర్‌కర్నూల్ 69.46, నల్గొండ 74.02, భువనగిరి 76.78, మహబూబాబాద్ 71.85, ఖమ్మం 76.09, శాతం ఓటింగ్ నమోదు అయింది. అయితే గడిచిన అసెంబ్లీ ఎన్నికలకు పోల్చి చూస్తే 8.56 శాతం ఓటింగ్ లోక సభ ఎన్నికల్లో తగ్గింది. పోలింగ్ సరళిని అంచనా వేసిన కాంగ్రెస్ పార్టీ 10 నుంచి 14 స్థానాలు, బి.ఆర్.యస్. 14 స్థానాలు, బి.జె.పి. 12 స్థానాల్లో విజయం సాధిస్తామని ఆయా పార్టీల నాయకత్వం గట్టి నమ్మకంతో ఉన్నాయి. ఆయా పార్టీల జాతీయ నాయకత్వం ప్రచారం చేసి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నప్పటికి ఏ పార్టీ వైపు మొగ్గు చూపారన్నది వేయి డాలర్ల ప్రశ్న. పరస్పర ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ, హమీలు, వాగ్దానాలు కురిపించిన ఆయా పార్టీలకు ఓటర్లు అండగా నిలిచారు. అధికార పార్టీకి బాసటగా నిలిచారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. తాము ఇచ్చిన గ్యారింటీల అమలు చేసినందు వల్లనే విజయం తమదేనని అధికార పక్షం ధీమా తో ఉంది. గతంలో తాము చేసిన అభివృద్ధి వల్లనే ఓటర్లు తమకు పట్టం కడుతారన్న ధీమాతో భారాస ఉంది. బి.జె.పి. తాము సైతం ప్రధాన పార్టీలకు గట్టి పోటి ఇవ్వడం కాకుండా విజయం సాధిస్తామన్న ప్రగాడ విశ్వాసంతో ఉంది. విజయాకాశలపై అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తునప్పటికి జూన్ 4న భవితవ్యం తెలనున్నది.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు సునీల్ చెత్రి గుడ్ బై

బుగ్గన మధుసూదనా రెడ్డి
9000369660

దాదాపు 19 ఏళ్ళు భారత ఫుట్ బాల్ జట్టుకు అంతా తానై ముందుకు నడ పించడంతో పాటు అటు కెప్టెన్‌గా, ఇటు ఆటగాడిగా భారతదేశ ఫుట్ బాల్ రంగానికి ఆ ఆటగాడు అందించిన సేవలు అజారామమైనవి, నిరుపమానమైనవి. ఒక విధంగా చెప్పాలంటే న భూతో న భవిష్యత్ అని కూడా నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇక ఈ లెజెండ్ ఆటగాడు సునీల్ చెత్రి పుట్టు పూర్వోత్తరాల విషయానికి వస్తే ఢిల్లీకి చెందిన ఆర్మీ అధికారి కేబీ చెత్రి, సుశీల దంపతులకు 1984, ఆగష్టు 3 న సికింద్రాబాద్ ( తెలం గాణ )లో జన్మించిన చెత్రి భారత ఫుట్ బాల్ క్రీడలో మేటి అసాధారణ ఫార్వర్డ్ ఆటగాడిగా అంచెలంచెలుగా ఎదగడమే కాదు తదనంతరం తన అద్భుత నాయకత్వ పటిమతో, ఓ అత్యంత చెప్పుకొదగ్గ విజయ వంతమైన సారథిగా కూడా రాణించిన తీరు ఎంతైనా ప్రస్తుత,రాబోయే తరం యువ ఫుట్ బాల్ ఆటగాళ్ళకు ఓ స్ఫూర్తిదాయకం, అనుస రణీయం. అదే విధంగా ఫుట్ బాల్ క్రీడ లో సునీల్ చెత్రి సాధించిన గొప్ప ఘనతలు, రికార్డుల విషయానికి వస్తే 150 అంతర్జాతీయ మ్యాచ్ లాడిన సునీల్ 94 గోల్స్ కొట్టాడు. అయితే ఈ అపురూప రికార్డును గతంలో ఏ భారత ఆటగాడు సాధించలేదు. అన్నింటికి మించి ఓవరాల్‌గా ఫుట్ బాల్ చరిత్రలో జాతీయ జట్టు తరపున ఎక్కువ గోల్స్ చేసిన క్రీడాకారుల జాబితాలో ఈ సునీల్ చెత్రి టాప్ – 3 లో ఉండటం ఒక గొప్ప విశేషం. అంటే ప్రపంచ ఫుట్ బాల్‌లో గొప్పగా పెరుగాంచిన ఆటగాళ్లు అయిన క్రిస్టియానో రోనాల్డో ( 128 గోల్స్ పోర్చుగల్ ), మెస్సీ ( 106 గోల్స్, అర్జెంటీనా ) తర్వాత స్థానం మన సునీల్ చెత్రిదే అంటే అతను ఎంతటి సుప్రసిద్ధ, నాణ్యమైన ఫుట్ బాల్ ఆటగాడో మనమంతా ఇట్టే ఊహించవచ్చు. ఇంకా ఈ లెజెండ్ ఫుట్ బాల్ ఆటగాడు చెత్రి సాధించిన మరిన్ని ఘనతలు, రికార్డులు విషయానికి వస్తే దక్షిణాసియా ఫుట్ బాల్ సమాఖ్య ( శాఫ్ ) ఛాంపియన్ షిప్ ల్లో భారత్ మూడు ( 2011,2015,2021) టైటిల్ విజయాలకు కృషి సల్పడంతో పాటు, మూడు సార్లు భారత జట్టు నెహ్రూ కప్ అంతర్జాతీయ టోర్నీ ( 2007,2009,2012) టైటిల్ గెలవడంతో తన వంతుగా ఓ అమోఘమైన కృషి సల్పాడు ఈ అల్ టైం గ్రేట్ భారత ఫుట్ బాల్ ఆటగాడు సునీల్ చెత్రి. అంతేకాదు సునీల్ చెత్రి తన అమూల్యమైన, సుదీర్ఘ ఫుట్ బాల్ కెరీర్ లో సాధించిన అవార్డులు, ప్రత్యేకతల గురించి చెప్పాల్సి వస్తే 2008 లో ఏఎఫ్ సీ ఛాలెంజ్ కప్ ను గెలిపించిన చెత్రి ఏడు సార్లు ' ఏఐఎఫ్ఎఫ్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ ' గా నిలువడంతో పాటు భారత్‌లోని ఫుట్ బాల్ క్లబ్ లైన ఈస్ట్ బెంగాల్, డెంపో, ముంబై సిటీ ఎఫ్‌సీ, బెంగుళూరు ఎఫ్‌సీ లకు ప్రాతినిద్యం వహించి ఆయా జట్లకు లీగ్ ట్రోఫీలు సైతం అందించిన గొప్ప చరిత్ర ఈ అపురూప, అసలుసిసలైన ఆటగాడు అయిన ఈ సునీల్ చెత్రి సొంతం.

ఏదిఏమైన భారత ఫుట్ బాల్ జట్టుకు అత్యంత కీలకమైన, తురుపుముక్క, కుడి భుజమైన ఆటగాడిగా దాదాపు రెండు దశాబ్దాల పాటు తనకే సాధ్యమైన అద్వితీయ ఆటతీరుతో అశేష ఫుట్ బాల్ క్రీడా భిమానుల హృదయాలను గెలుచుకున్న ఈ సునీల్ చెత్రి అంతర్జాతీయ కెరీర్ కు వీడ్కోలు పలికిన ఈ ప్రత్యేక సందర్బంగా భారత ఫుట్ బాల్ క్రీడ కొనసాగినంతకాలం ఓ చిరస్థాయిగా, ఓ మరచిపోలేని ఓ సుమధుర ఘట్టంగా ఈ ముఖ్య అంశం, విశేషం నిలిచిపోవడం తథ్యం. ఏమైనా భారత ఫుట్ బాల్ రంగానికి ఇంతకాలం ఓ కోహినూర్ వజ్రం వంటి విలు వైన, ఓ అణిముత్యమైన ఆటగాడిగా ఎనలేని విశిష్ట సేవలు అందించిన ఈ సునీల్ చెత్రి ఆడే చిట్టచివరి మ్యాచ్ వచ్చే నెల 6 న ప్రపంచకప్ ఆసియా జోన్ క్వాలిఫయల్స్‌లో భాగంగా కువైట్ లో జరిగే మ్యాచ్ కాబట్టి ఆ ప్రత్యేక రోజున ప్రతి ఒక్క భారత ఫుట్ బాల్ క్రీడాభిమానులు, భారత ఫుట్ బాల్ క్రీడా బోర్డు అధికారులు అతనిని అత్యంత కనివినీఎరుగని రీతిలో ఘనమైన వీడ్కోలు, సెండ్ ఆఫ్ చెప్పాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది. అయితే తాను ఫుట్ బాల్ క్రీడకు వీడ్కోలు పలికినప్పటికి ప్రైవేట్, క్లబ్, ఫ్రాంచైజీ లీగ్‌లలో కొనసాగుతానని 39 ఏళ్ల సునీల్ చెత్రి స్పష్టం చేయడంతో ఇంకా ఆ అసాధారణ, అమోఘమైన ఆటగాడి ఆటతీరును చూసే సువర్ణ అవకాశం, భాగ్యం ఫుట్ బాల్ క్రీడాభిమానులకు ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. హ్యాట్సాఫ్ టూ సునీల్ చెత్రి, జయ జయహో భారత ఫుట్ బాల్ క్రీడ యొక్క లెజెండరీ ఆటగాడు చెత్రి!




పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రుణ మాఫీపై రేవంత్ దృష్టి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఎన్నికల వేళ పలువురు దేవుళ్ల పేరుతో మొక్కు పెట్టి మరీ.. పంద్రాగస్టు నాటికి రైతు రుణమాఫీని అమలు చేస్తామని చెప్పటం తెలిసిందే. మాట ఇవ్వటం ఒక ఎత్తు. దాన్ని నెరవేర్చటం మరో ఎత్తు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుల్ క్లారిటీతో ఉన్నారు. ఎన్నికల వేళ పలువురు దేవుళ్ల పేరుతో మొక్కు పెట్టి మరీ.. పంద్రాగస్టు నాటికి రైతు రుణమాఫీని అమలు చేస్తామని చెప్పటం తెలిసిందే. ఎన్నికల పర్వంలో కీలకమైన పోలింగ్ ముగిసిన రెండో రోజున అధికారులతో రివ్యూ పెట్టిన ఆయన.. ఎట్టి పరిస్థతుల్లోనూ ఇచ్చిన మాట తప్పకూడదని.. పంద్రాగస్టు నాటికి రుణమాఫీని అమలు చేయాల్సిందేనని తేల్చేశారు. అందుకు అవసరమైన నిధులను సమీకరించే ప్రయత్నాల్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు టార్గెట్లు ఇచ్చేశారు. భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలన్న ముఖ్యమంత్రి రేవంత్.. రుణమాఫీకి సంబంధించి రాజస్థాన్.. మహారాష్ట్ర.. ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాల్ని అధ్యయనం చేయాల్సిందిగా కోరారు. ఎన్నికల హామీల్లో భాగంగా రైతుల రుణమాఫీపై రేవంత్ పలు ధఫాలుగా హామీలు ఇవ్వటం తెలిసిందే. అయితే.. భారీ మొత్తం అవసరమైన నేపథ్యంలో రుణమాఫీ హామీ అమలు సాధ్యం కాదన్న మాట బలంగా వినిపిస్తోంది. విపక్షాలు సైతం ఇదే అంశాన్ని ప్రచారం చేయటం తెలిసిందే. అయితే.. తాను ఇచ్చిన మాట మీద నిలబడే వాడినన్న విషయాన్ని అందరికి అర్థమయ్యేలా చేసేందుకు వీలుగా చేతల్లో పనులు షురూ చేశారు రేవంత్. ఎన్నికల హామీలో భాగంగా రూ.2 లక్షల వరకున్న రుణాన్ని మాఫీ చేస్తామని.. అది కూడా విడతల వారీగా కాకుండా ఏకమొత్తంలో చేస్తామని చెప్పటం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున ఆశలుపెట్టుకున్నారు అన్నదాతలు. ఎన్నికల వేళ పూర్తిగా ప్రచారం.. రాజకీయ అంశాలతో బిజీగా ఉన్న రేవంత్.. ఇప్పుడు పాలన మీద ఫోకస్ పెంచారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూల సంకేతాలు పంపేందుకు వీలుగా.. తన ప్రయారిటీ రుణమాఫీ మీదనే అన్న విషయాన్ని తరచూ చెబుతున్నారు.

రేవంత్ చెప్పినట్లుగా రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయగలిగితే పెద్ద ఎత్తున మైలేజీ ఖాయమన్న మాట వినిపిస్తోంది. మరేం జరుగుతుందో చూడాలి.



# హ్యాట్రిక్ కొట్టబోతున్నాం

● తిట్టడం కోసం మనం ఎరినైనా ఎన్నుకుంటామా? ● 'ఎన్నికల తర్వాత విదేశీ పర్యటనలకు సిద్ధమవుతున్నారు' ● ఉచిత బస్సు ప్రయాణాలతో మెట్రోకు కష్టాలు ఖాయం ● ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ విమర్శలు ● అక్రమార్కులు దోచుకున్న సొమ్ములు తిరిగి పేదలకు చేరుస్తాం



లక్నో... ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ప్రతిపక్షాలపై విమర్శల ధాటి పెంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . మా ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుందన్నారు. గెలిచినత పేదల కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకోబోతున్నామని చెప్పారు. మీ ఓటు వల్లే రామమందిరం నిర్మాణం జరిగిందన్నారు. బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే రామమందిరం సాధ్యమైందని ప్రధాని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. వాళ్లు మోడీని తిట్టడమే పనిగా పెట్టుకుంటారన్నారు. తిట్టడం కోసం మనం ఎరినైనా ఎన్నుకుంటామా?.. అలాంటి వాళ్ల వల్ల పనులు జరుగుతాయా?.. మనకు పనులు చేసే వ్యక్తి కావాలని మోడీ అన్నారు. దేశవ్యాప్తంగా లోక్సభ ఎన్నికల పోలింగ్ ముగింపునకు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీలపై ప్రధాని మోడీ వ్యంగ్యాస్త్రాలు పెంచారు. ఎన్నికల తర్వాత కొందరు విదేశీ పర్యటన కోసం టికెట్లను బుక్ చేసుకున్నారని, ఈ విషయం తనకు ఎవరో చెప్పారని రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్లను ఉద్దేశించి మాట్లాడారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేసిన ప్రసంగంలో.. వారిద్దరి పేర్లను ప్రస్తావించకుండానే రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్లను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'కాంగ్రెస్, ఎస్పీ పార్టీల కలలు చెదిరిపోయాయి. జూన్ 4 తర్వాత ఓటమికి ఎవరిని బాధ్యులను చేయాలనే దానిపై ప్రణాళిక వేస్తున్నారు. వారి విదేశీ పర్యటన టిక్కెట్లు కూడా బుక్ అయ్యాయని ఎవరో నాకు సమాచారం ఇచ్చారు' అని మోడీ అన్నారు. యూపీలో కాంగ్రెస్కు ఉనికి లేదు. కాంగ్రెస్ మొత్తం కుటుంబ గౌరవాన్ని కాపాడటంలో నిమగ్నమై ఉంది. ప్రతీ ఎన్నికల్లో ఆ రెండు కుటుంబాల వారసులు భాగస్వామ్యం కలిగి ఉంటారు. రెండు పార్టీలూ అవినీతి కోసం రాజకీయాల్లో ఉన్నాయని, ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి ఏదైనా చేస్తాయని ఆరోపణలు చేశారు. ఆ పార్టీలు నేరస్తులను, మాఫియాను ప్రోత్సహిస్తాయని, కాంగ్రెస్, ఎస్పీ ఉగ్రవాదుల విషయంలో సానుభూతిని కలిగి ఉంటాయని మోడీ పేర్కొన్నారు.

ప్రస్తుతం తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో సాగుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పై ప్రధాని నరేంద్ర మోడీ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మెట్రోను ఇబ్బందుల్లో పడేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో దాదాపు 50 శాతం మహిళా ప్రయాణికులను మెట్రో కోల్పోతోందని అన్నారు. ఇలా చేయడం వల్ల మెట్రో నిర్వహణ కష్టతరంగా మారుతుందని చెప్పారు. భవిష్యత్తులో మెట్రో నిర్మాణం జరుగడం కూడా అసాధ్యంగా మారే అవకాశాలు కూడా ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇదంతా ఎవరూ ఆలోచించరు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇలాంటి హామీలు ఇస్తున్నారని అన్నారు. బస్సును ఫ్రీగా ఇచ్చి మెట్రోను ఖాళీ చేస్తే ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. అక్రమార్కుల నుంచి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు వెలికి తీస్తున్న సొమ్ముపై ప్రధాని నరేంద్ర మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో కొంతమంది అక్రమార్కులు పేదల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఈడీ దాడులలో బయటపడుతున్న నోట్ల కట్టల గుట్టలన్నీ పేద ప్రజల సొమ్మేనని, దానిని తిరిగి పేదల వద్దకే చేర్చేందుకు మార్గం వెతుకుతున్నామని వివరించారు. ఇందుకోసం అవసరమైతే చట్టాలను మార్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. దీనిపై న్యాయ బృందం సలహా కోరతామని ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని వెల్లడించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎన్డీయే సర్కారు దుర్వినియోగం చేస్తుందన్న ఆరోపణలపై స్పందిస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హయాంలో నిరుపయోగంగా మారిన ఈడీకి తమ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చిందని చెప్పారు. దీంతో ప్రస్తుతం కేంద్ర దర్యాప్తు సంస్థలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు.

## ఆప్‌ను నిందితుల జాబితాలో చేర్చాలి

# సుప్రీంకు తెలిపిన ఈడీ...



న్యూఢిల్లీ... ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేర్చాలని అత్యున్నత న్యాయస్థానానికి దర్యాప్తు సంస్థ ఈడీ శుక్రవారం పేర్కొంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ను విచారించిన సుప్రీం కోర్టు విచారించింది. అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు ప్రాసిక్యూషన్ ఫిర్యాదును దాఖలు చేస్తున్నారని, ఆప్ను నిందితుడిగా చేశారని ఈడీ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఢిల్లీ మద్యం పాలసీ రూపకల్పలో జరిగిన మనీలాండరింగ్ విషయంపై ఈడీ కేసు నమోదు చేసింది. పాత పాలసీని సవరించేటప్పుడు అనేక అవకతవకలు జరిగాయని.. లైసెన్స్ హోల్డర్లకు అనవసరమైన ప్రయోజనాలు కల్పించారంటూ సీబీఐ, ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ అందించిన రూ. 100 కోట్ల లంచంలో రూ. 45 కోట్ల కిక్బ్యాక్లను ఆప్ 2022లో గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిందని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఇందులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారని ఆరోపించింది దర్యాప్తు సంస్థ. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం 6 శాతం కిక్బ్యాక్ ఇచ్చే విధంగా వ్యాపారుల ప్రాఫిట్ మార్జిన్ను 12 శాతానికి పెంచిందని, దీని వలన ఢిల్లీ ప్రభుత్వానికి రూ. 2,873 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ పేర్కొంది. అటు ఆప్ మీడియా హెడ్ విజయ్ నాయర్ పార్టీ తరవున సౌత్ గ్రూప్ నుంచి అడ్వాన్స్ గా రూ.100 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. ఈ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఇప్పటివరకు ఏడు ఛార్జిషీట్లు దాఖలు చేసింది. అరవింద్ కేజ్రీవాల్, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్, బీఆర్ఎస్ నేత కె. కవిత, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా 18 మందిని అరెస్టు చేశారు. ఏప్రిల్ 10న కేజ్రీవాల్కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# బీజేపీకి 272 సీట్లు రాకపోతే ఎలా..?



● ఇప్పటికే 400 స్థానాలపై కమల నాథుల ఆశలు ● ప్రధానిగా నరేంద్ర మోడీ మరోసారి ప్రమాణ స్వీకారంచేస్తారని ధీమా ● అవకాశం 60 శాతం కంటే తక్కువగా ఉన్నప్పుడు ప్లాన్ బీ అవసరం ● రిజర్వేషన్లు కూడా రద్దు చేస్తామనే తప్పుడు కథనాలతో ఇండియా కూటమి ప్రచారం ● ఆత్మవిశ్వాసంతో హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు..!

న్యూఢిల్లీ...లోక్సభ ఎన్నికల్లో ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. నాలుగు దశల ఓటింగ్ తర్వాత, భారతీయ జనతా పార్టీకి ఇప్పటికే మెజారిటీ వచ్చిందని, ఇప్పుడు అది 400 దాటుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతిపక్షం అతని వాదనలపై అపహాస్యం చేస్తోంది, కానీ అమిత్ షా ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. భారీ మెజారిటీతో ప్రధానిగా నరేంద్ర మోదీ మరోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని చెప్పారు. అయితే జూన్ 4న బీజేపీకి కనీస మెజార్టీ 272 సీట్లు రాకపోతే ఎలా..? ప్లాన్ బీ ఏమైనా ఉందా..? అన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చారు అమిత్ షా.

తాజాగా ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రతి ప్రశ్నకు అమిత్ షా సమాధానమిచ్చారు. బీజేపీకి పూర్తి స్థాయి మెజారిటీ రాకపోతే, షా ప్లాన్ బీ ఏదైనా సిద్ధంగా ఉన్నారా? దీనిపై హోంమంత్రి మాట్లాడుతూ.. ప్లాన్ ఏ విజయవంతమయ్యే అవకాశం 60 శాతం కంటే తక్కువగా ఉన్నప్పుడు ప్లాన్ బీ అవసరమని చెప్పారు. 60 కోట్ల మంది భారతీయులు అండగా ఉన్నారని, ప్రధాని మోదీ మరోసారి భారీ మెజారిటీతో తిరిగి వస్తారన్న నమ్మకంతో ఉన్నామన్నారు. ప్రధాని మోదీ దేశానికి తదుపరి ప్రధాని కాబోతున్నారని, 2029 ఎన్నికలలో కూడా ఆయనే బీజేపీకి ప్రధాని అభ్యర్థి అని అమిత్ షా స్పష్టం చేశారు.

అయితే, ఈ సమయంలో భారత కూటమి ఎన్నికలలో రిజర్వేషన్ల అంశాన్ని సమస్యగా మార్చింది. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు కూడా రద్దు చేస్తామనే తప్పుడు కథనాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని చూసింది. బీజేపీ అధికారంలో ఉన్నంత వరకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను ఎవరూ ముట్టుకోలేరని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు నరేంద్ర మోదీ కంటే ఎవరూ పెద్దవారు కాదని స్పష్టం చేశారు. గత 10 ఏళ్లుగా బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ ఉన్నా, రాజ్యాంగాన్ని మార్చాలని తాము ఎన్నడూ ఆలోచన చేయలేదన్నారు. రాజ్యాంగాన్ని మార్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అమిత్ షా స్పష్టం చేశారు.

భారత దేశాన్ని ఎప్పటికీ విభజించలేమని అమిత్ షా ఇంటర్వ్యూలో ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక ప్రముఖ నాయకుడు ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని విభజించడం గురించి మాట్లాడాడని, దీనిని కాంగ్రెస్ పార్టీ ఖండించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎజెండా ఏమిటో దేశ ప్రజలు ఆలోచించాలి ఐదు రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలను కలుపుకుని ఈ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద ప్రత్యర్థిగా మారబోతోందని అమిత్ షా తెలిపారు. మొత్తంగా కూటమి పార్టీల ఆలోచన ఒకే విధంగా పోలి ఉంటుంది. అన్ని పార్టీలు కుటుంబ ఆధారితమైనవి, ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని అన్ని పార్టీలు చెబుతున్నాయి. కూటమిలోని అన్ని పార్టీలు ట్రిపుల్ తలాక్ కోరుకుంటున్నాయి. అన్ని పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని అమిత్ షా ధ్వజమెత్తారు.

అదే సమయంలో ఒడిశా రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు బీజేపీతో పొత్తు గురించి చర్చలు జరిగిన రాష్ట్రంలో, ఇప్పుడు ప్రధాని మోదీ సీఎం నవీన్ పట్నాయక్పై విరుచుకుపడ్డారు. ఈ యూ టర్న్ గురించి అమిత్ షా మాట్లాడుతూ.. ఇటీవలి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏ నాయకుడైనా ఎలాంటి ప్రకటన చేస్తారని అన్నారు. ప్రస్తుత పరిస్థితిని చూసిన తర్వాతే ప్రధాని ఈ ప్రకటన చేశారు. అక్కడ ప్రభుత్వం మారుతుందని కూడా నమ్ముతున్నానన్నారు.

అలాగే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్పై కీలక వ్యాఖ్యలు చేశారు అమిత్ షా. కేజ్రీవాల్ ఎక్కడికి వెళ్లినా, దేశ ప్రజలకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ గుర్తుకువస్తుందని విమర్శించారు. మద్యం కుంభకోణంతోపాటు మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ బెయిల్పై బయట వచ్చారని, ఎన్నికల గెలుపు ఓటముల ఆధారంగా కోర్టు నిర్ణయాలు ఉండవని అమిత్ షా స్పష్టం చేశారు.

# హింసపై ఈసీకి సీఈవో నివేదిక

● కీలక నేతల అరెస్టులకు అవకాశం?
● పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో జరిగిన ప్రతి ఘటనపైనా సిట్
● అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాల మొహరింపు
● అభ్యర్థులను గృహనిర్బంధంలో ఉంచి పోలీస్ పికెట్ల ఏర్పాటు




అమరావతి: ఎన్నికల అనంతరం జరిగిన హింసపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం ప్రాథమిక విచారణ పూర్తి చేసి ఈసీకి నివేదిక పంపింది. హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు ఏడీజీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటుచేసినట్టు సమాచారం. దీనిపై ఇవాళ రాత్రిలోగా అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇప్పటికే ప్రాథమిక విచారణ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. రేపటిలోగా పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో జరిగిన ప్రతి ఘటనపైనా సిట్.. ఈసీకి నివేదిక ఇవ్వనుంది. దాడులకు కారణమైన కొందరు కీలక నేతల అరెస్టులు జరిగే అవకాశముంది. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న, కొందరు అభ్యర్థులతో అంటకాగిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకునే అవకాశముంది. ఘటనలు చోటు చేసుకున్న నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, అభ్యర్థులను గృహనిర్బంధంలో ఉంచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న బలగాలకు అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ల వద్ద రెండంచెల నుంచి మూడంచెలకు భద్రత పెంచారు. స్ట్రాంగ్ రూమ్లు, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణకు ఏపీ సీఈవో ఎంకే మీనా క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లనున్నారు.

# అమేథీ నుంచే వచ్చా, ఎప్పటికీ వారితో ఉంటా

## అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి తరపున రాహుల్ గాంధీ



అమేథీ: కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీ పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరఫున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు. ఐదో విడత పోలింగ్లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది.రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు.

2024 లోక్సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, రాజ్యాంగమే ప్రజా వాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతులకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాంగానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 22-25 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు.

లోక్సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు సాధించడం కూడా కష్టమేనని సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయనున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చాలనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబం విధేయుడుగా పేరున్న కిషోరి లాల్ శర్మ పోటీ చేస్తుండగా, బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బీఎస్పీ అభ్యర్థిగా నాన్హె సింగ్ చౌహాన్ పోటీ పడుతున్నారు.

## హైదరాబాద్ మెట్రో నుంచి వైదొలగనున్న

# ఎల్ అండ్ టి?

● ఫ్రీ బస్ పథకంతో నష్టాలొస్తున్నట్టు భావిస్తున్న సంస్థ ● మహిళల ఆక్యుపెన్సీ తగ్గిందని వెల్లడి ● వైదొలగాలనుకుంటే ఆ నిర్ణయాన్ని స్వాగతిస్తాం ● ఫ్రీ బస్ పథకాన్ని ఆపబోమని స్పష్టం చేసిన రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ మెట్రో నుంచి వైదొలిగేందుకు ఎల్అండ్టీ సిద్ధమైనట్లు వార్తలు వస్తోన్న నేపథ్యంలో దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తాజాగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత బస్ పథకం కారణంగా హైదరాబాద్ మెట్రో పథకం నుంచి ఎల్అండ్టీ వైదొలగాలని భావిస్తే అందుకు తాము స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఫ్రీ బస్ పథకం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ అని.. అది ఏ కారణంతోనూ ఆగదని చెప్పారు. 'మెట్రో రైల్ నిర్వహణ నుంచి ఎల్అండ్టీ వైదొలగితే దాన్ని ఆపరేట్ చేయడానికి ఆసక్తి ఉన్న వేరే వారిని అన్వేషిస్తాం. ఓ కాంట్రాక్టర్ పోతే మరో కాంట్రాక్టర్ వస్తారు. ఇందులో ఆందోళన చెందాల్సిన పని లేదు. ఫ్రీ బస్ పథకం కొనసాగుతుంది.' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలవుతున్న సంగతి తెలిసిందే. ఈ పథకం వల్ల మెట్రోలో ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయిందని ఎక్కువగా పురుషులే మెట్రోలో ప్రయాణిస్తున్నారని ప్రస్తుత రైడర్ షిప్ దృష్ట్యా నిర్వహణ భారం తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని ఎల్అండ్టీ ప్రెసిడెంట్, డైరెక్టర్, సీఎఫ్వో శంకర్ రామన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. మెట్రో రైలు నిర్వహణ బాధ్యతల నుంచి 2026 తర్వాత తప్పుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్ సహా ఉబర్, ఓలా, ర్యాపిడో తదితర సంస్థల వల్ల కూడా మెట్రోలో ప్రయాణికుల సంఖ్య తగ్గిందన్నారు. లోటును పూడ్చుకునేందుకు చర్యలు చేపట్టినా ఫలితం లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఫ్రీ బస్ పథకంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టులో ఎల్టి వాటా 90 శాతం, తెలంగాణ ప్రభుత్వానికి 10 శాతం వాటా ఉంది. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఎక్కువగా మెట్రోలో ప్రయాణించేందుకు ఆసక్తి చూపడం లేదని.. దీంతో నిర్వహణ భారం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఫ్రీ బస్ సర్వీస్ పథకాన్ని ఆపే ప్రసక్తే లేదని ఎల్అండ్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తామని ఒకవేళ మెట్రో రైల్ నిర్వహణ నుంచి ఎల్అండ్టీ వైదొలగితే వేరే వారిని అన్వేషిస్తామని అన్నారు.



# కడప కోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే

● షర్మిల, సునీతల పిటిషన్పై సుప్రీం కీలక వ్యాఖ్యలు ● వివేకా హత్యపై మాట్లాడవద్దన్న కడప కోర్టు ● కోర్టు ధిక్కరణ జరిమానా కూడా విధించిన కడప న్యాయమూర్తి ● సదరు తీర్పు డిస్మిస్ చేయాలన్న వినతిని కొట్టేసిన హైకోర్టు ● ఈ విషయంపై సుప్రీంలో షర్మిల, సునీతల పిటిషన్ ● విచారించిన సుప్రీం ధర్మాసనం కడప కోర్టు ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని ఆగ్రహం ● కడప కోర్టు ఏకపక్షంగా ఉత్తర్వులు ఇచ్చిందన్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. కడప కోర్టు ఉత్తర్వులు సుప్రీం తీర్పునకు విరుద్ధంగా ఉన్నాయని.. వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రతివాదుల వాదన వినకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇచ్చారని సుప్రీంకోర్టు ఆక్షేపించింది. తదుపరి విచారణ వేసవి సెలవుల తర్వాత చేపడతామని వాయిదా వేసింది. హత్య కేసుపై ఎవరూ మాట్లాడొద్దని ఆదేశాలు జారీ చేయాలంటూ కడప జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు దాఖలు చేసిన పిటిషన్పై కడప కోర్టు విచారణ జరిపి ఏప్రిల్ 16న ఆదేశాలు ఇచ్చింది. దీనిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో ఆమె సుప్రీంకోర్టుకు వెళ్లారు. విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కడప కోర్టు ఆదేశాలపై స్టే విధించింది. ఈ అంశంపై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులపైనా సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. బాబాయ్ వివేకా కేసుపై ప్రచారం చేయకూడదని కడప కోర్టు సునీత, షర్మిలను ఆదేశించింది. దాంతో కడప కోర్టు ఆర్డర్ను డిస్మిస్ చేయాలని హైకోర్టులో వివేకా కుమార్తె డాక్టర్ సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఆపై సునీత పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. కడప కోర్టులోనే తేల్చుకోవాలని వారికి హైకోర్టు సూచించింది. హైకోర్టు ఆదేశాల మేరకు కడప కోర్టు ఈ పిటిషన్ విచారణ చేపట్టింది. ఇరు వర్గాల వాదనలు విన్న కడప కోర్టు.. షర్మిల, సునీత దాఖలు చేసిన పిటిషన్ను కొట్టేసింది. తప్పుడు సమాచారంతో పిటిషన్ వేశారంటూ.. షర్మిల, సునీతకు, పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిలకు రూ.10 వేల జరిమానా విధించింది కడప కోర్టు. జిల్లా లీగల్ సెల్కు జరిమానాను కట్టాలని సూచించింది. ఈ కేసులపైనా సుప్రీంకోర్టు స్టే విధించింది.

ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య. చిన్నాన్న వివేకాను హత్య చేసిన వారికి టికెట్లు సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చారని షర్మిల , సునీత పలుమార్లు వ్యాఖ్యానించారు. నేరస్తులను అసెంబ్లీ, పార్లమెంట్ లకు పంపించవద్దంటూ సైతం ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్ వివేకా హత్య కేసు సంచలనంగా మారింది.

## విద్యార్థులు వేసవి కాలంలో జ్ఞానం,

# నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి

### బీబీజీ సీఎండీ మల్లికార్జున రెడ్డి




హైదరాబాద్, మే 15, 2024: జ్ఞానం, నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఈ వేసవి కాలాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ (బీబీజీ) సీఎండీ మల్లికార్జున రెడ్డి తెలిపారు. సెలవులు అంటే విద్యార్థులు ఎగిరి గంతేస్తారన్నారు. అయితే, సెలవులను సద్వినియోగం చేసుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ విరామ సమయాన్ని సృజనాత్మకంగా మార్చడానికి బీబీజీ నడుం కట్టిందన్నారు. 'బీబీజీ బంగారుతల్లి వేసవి ప్రత్యేక వీడియోలు, కార్యకలాపాలు' ను ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా సమాచారం, విద్యా వీడియోలు, పాడ్కాస్టు, జీకే క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులు జ్ఞానం, నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంలో సహాయపడనున్నామని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యం, జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడానికి వినోదభరిత గేమ్లు ఉన్నాయన్నారు. ఈ ప్రోగ్రామ్ కమ్యూనికేషన్ స్కిల్స్, హెల్త్ అండ్ వెల్నెస్, ఆర్ట్ క్రాఫ్ట్, సరదా గణితం, వేసవిలో చేయవలసి నవి, చేయకూడనివి, వచ్చే విద్యా సంవత్సరానికి సంసిద్ధత తదితర అంశాలు అందించనున్నామని తెలిపారు. ప్రతి వీడియో చివరలో ఒక అసైన్మెంట్ ఉంటుందన్నారు. అసైన్మెంట్ను సమర్పించిన విద్యార్థులకు బీబీజీ బంగారుతల్లి నుంచి 'ఇన్క్రెడిబుల్ స్టూడెంట్'గా సర్టిఫై చేస్తూ 'డిజిటల్ సర్టిఫికేట్'తో రివార్డ్ ఇవ్వనున్నామని తెలిపారు. బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) భూమిని సొంతం చేసుకోవడం అనేది సామాన్యుల కల అన్నారు. బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ రియల్ ఎస్టేట్ రంగంలో అవకాశాలను డ్రైవింగ్ చేయడం ద్వారా ఈ కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. భారత ఉపఖండం అంతా పని చేస్తున్నామన్నారు. భారతీయులచే తయారు చేయబడిన, భారతీయుల కోసం పని చేస్తున్న సంస్థ బీబీజీ అన్నారు. మా కస్టమర్లకు 'ది ల్యాండ్ ఆఫ్ ప్రాస్పెరిటీ'ని అందించడానికి డెలివరీ, పారదర్శకత, అభివృద్ధి, సమగ్రత, వృద్ధి, శ్రేష్ఠత ప్రధాన విలువలతో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన నిపుణుల బృందం బిల్డింగ్ బ్లాక్ల సమూహానికి నాయకత్వం వహిస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్‌లో ఉంటూనే బీఆర్ఎస్‌పై

# రాములమ్మ ఇంట్రెస్టింగ్ ట్వీట్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఉండదంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత విజయశాంతి ఆసక్తికరంగా స్పందించారు. కిషన్ రెడ్డి అభిప్రాయం సమంజసం కాదని ఆమె అన్నారు. ఆత్మగౌరవం, పోరాటతత్వం దక్షిణాది రాష్ట్రాల సహజ లక్షణమని ఆమె వ్యాఖ్యానించారు. దక్షిణాది స్వీయ గౌరవ అస్తిత్వ సత్యాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు బీజేపీ అర్థం చేసుకోలేక పోయిందని రాములమ్మ విమర్శించారు. ఈ మేరకు కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై ట్విట్టర్ ద్వారా విజయశాంతి స్పందించారు. దశాబ్దాలుగా కరుణానిధి, ఎంజీఆర్, ఎన్టీఆర్, రామకృష్ణ హెగ్డే, జయలలిత నుంచి ఇప్పటి బీఆర్ఎస్, వైసీపీ దాకా ఇస్తున్న రాజకీయ సమాధానం విశ్లేషించుకోవాల్సిన తప్పని అవసరం... ఎన్నడైనా.. వాస్తవం...ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్తిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ ప్రకటన భావం అంటూ విజయశాంతి ట్వీట్ చేశారు

# యూఏఈ నుంచి ఇక బ్లూ రెసిడెన్సీ వీసా

### 10 ఏళ్ల కాలానికి ఉపయోగ పడేలా ఈ వీసా ఉంటుంది

దుబాయ్: పర్యావరణ పరిరక్షణ , సుస్థిరతను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వ్యక్తులకు సుదీర్ఘకాల రెసిడెన్సీ వీసాను తీసుకురానుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ బ్లూ రెసిడెన్సీ వీసా ల జారీకి ఆమోదం తెలిపినట్లు యూఏఈ ప్రధానమంత్రి షేక్ మహమ్మద్ బిన్ రషీద్ వెల్లడించారు. తమ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం అనేది పర్యావరణ సమతుల్యతతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.

పదేళ్ల పాటు యూఏఈలో నివాసం ఉండేందుకు వీలుగా ఈ ప్రత్యేక బ్లూ వీసా ( )లను ఇవ్వనున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా పలు రంగాల్లో అసాధారణ కృషి చేసిన వ్యక్తులకు వీటిని జారీ చేస్తారు. మెరైన్ లైఫ్, భూ ఉపరితలంపై పర్యావరణ వ్యవస్థ, గాలి నాణ్యత, సుస్థిర సాంకేతికత తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ వీసాలకు అర్హులు. వీటి కోసం ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్సిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్ సెక్యూరిటీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ వీసా లు పొందే వ్యక్తులకు యూఏఈలో దీర్ఘకాలిక నివాసంతో పాటు పర్యావరణ ప్రాజెక్టుల్లో సహకారం అందించే అవకాశాలు లభిస్తాయి. పర్యావరణ పరిరక్షణ కోసం వారు చేపట్టే చర్యలకు నిధులు, వనరులను కూడా ప్రభుత్వం నుంచి తీసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు వెల్లడించారు. కాగా.. యూఏఈ ఇప్పటికే గోల్డెన్ వీసాలను జారీ చేస్తున్న సంగతి తెలిసిందే.

పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇప్పటికే మన దేశానికి చెందిన పలువురు సినీ ప్రముఖులకు ఈ వీసాలు లభించాయి. దీంతో పాటు గ్రీన్ వీసా, రిమోట్ వర్కింగ్ వీసాలను ఇటీవలి కాలంలో ప్రత్యేకంగా తీసుకొచ్చారు.



# నాలుగు ఎంపీ స్థానాల్లో విజయంపై బీఆర్ఎస్ ధీమా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలపై మాత్రం చాలా ఆశలే పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులను లోక్ సభకు చేయకుండా చర్యలు తీసుకుంది. పోటీ చేసే అభ్యర్థులను దాదావు మెజార్టీ స్థానాల్లో మార్చింది. ముఖ్యంగా నాగర్ కర్నూల్, పెద్దపల్లి, మెదక్, సికింద్రాబాద్ స్థానాల్లో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భావిస్తోంది.
అసలెందుకు ఈ స్థానాల్లో ఆ పార్టీ ఆశలు పెట్టుకుందంటే అందుకు రకరకాల ఈక్వేషన్స్ ఉన్నాయంటోంది ఆపార్టీ. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాస్ట్ ఈక్వేషన్ ఎక్కువగా పనిచేస్తుంది. సికింద్రాబాద్ విషయానికి వస్తే తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న ఉద్యమ నాయకుడు మాత్రమే కాదు స్థానికంగా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి పద్మారావు గౌడ్. అంతే కాకుండా బీజేపీఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం, అభివృద్ధి సరిగా చేయలేదన్న విమర్శలు బీఆర్ఎస్ పార్టీకి కలిసి వచ్చే అవకాశాలని ఆపార్టీ అంచనా వేస్తోంది. పెద్దపల్లి లో కూడా గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని గులాబీ పార్టీ అంచనాలు వేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నుండి పోటీ చేసి ఓడిన కొప్పుల ఈశ్వర్ కచ్చితంగా ఇక్కడ గెలుస్తారని భావిస్తోంది. ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుటుంబంలో ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మూడో వ్యక్తికి అవకాశం ఇవ్వడం పై కొంత జనంలో వ్యతిరేకత ఉందని తెలుస్తోంది.
అందుకే పెద్దపల్లిలో పార్టీ గెలుస్తుందని ఆశలు పెట్టుకుంది. మెదక్లో పార్టీ సంస్థాగతంగా బలంగా ఉండటం తో పాటు, ఇక్కడ కొన్ని సిట్టింగ్ స్థానాలు ఉండటం పార్టీకి కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.
సిద్దిపేట గజ్వేల్ లో భారీగా ఓట్లు పడి మెజారిటీ ఎక్కువ వస్తుందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. అసెంబ్లీ ఫలితాలపై ఇలానే లెక్కలేసుకున్న బీఆర్ ఎస్ పార్టీకి ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో ఎన్ని స్థానాలు తెలంగాణ ప్రజలు కట్టబెడతారన్నది జూన్ 4న తేలనుంది.

# రిజర్వేషన్లు పెంచండి

- ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- మాకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలి
- 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల డిమాండ్
- మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడలోని హోటల్ అభినందన్లో 13 బీసీ సంఘాలు మరియు 30 కుల సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 20శాతం నుంచి 42 శాతం కు పెంచాలని డిమాండ్ చేవారు. ఈ సమావేశానికి లాల్ కృష్ణ, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యాతిథిగా జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పాల్గొన్నారు. ప్రభుత్వం వచ్చే జూన్ నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. ఇంకా కులగణన ప్రక్రియ ప్రారంభించలేదు. ఇది పూర్తి కావడానికి 2నెలలు పడుతుంది. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరుపుతారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తొందరగా ఏముందని ప్రశ్నించారు. బి.సి రిజర్వేషన్లను పెంచిన తర్వాత జరపాలని కోరారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభలలో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారము విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని బడ్జెట్ కేటాయిస్తామని – బిసి ఎజెండా ఎత్తుకొని బీసీల అభిమానం చూర గొంటుంటే ఇక్కడ బీసీలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 45శాతం ప్రాతినిధ్యం కల్పించారు. జనరల్ స్థానాలలో కూడా బీసీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపీపీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు ఇస్తుంటే ఇక్కడ ఎన్నికల వాగ్దానం ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేయడం తగదు అన్నారు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామ రావు స్పందించి బి.సి.లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టారు. సర్పంచ్ లకు పెట్టలేదు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారు.
ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బి.సి రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించి పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 శాతం నుండి 42 శాతం కు పెంచాలి. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కులాల వారి లెక్కలు తీస్తామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని పలు బహిరంగ సభలలో ప్రసంగిస్తున్నారు.
ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించిన తర్వాత విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లు 29 శాతం నుంచి జనాభా ప్రకారం 50శాతంకు రాహుల్ గాంధీ పెంచుతాం అని ప్రకటించారు. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి.
ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. వెంటనే ఇప్పుడు 13 కార్పొరేషన్లకు తోడుగా మరో 40 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రస్తుతం యున్న 11 పెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## కేజ్రీవాల్‌కు బెయిల్ దొరికినప్పుడు
# కవితకు ఎందుకు రావడం లేదు?



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్కు బెయిల్ దొరికినప్పుడు కవితకు ఎందుకు రావడం లేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ఇది చాలా దారుణమన్నారు. తీహార్ జైల్లో కవితను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మద్యం పాలసీ కేసులో ఇతర రాజకీయ నాయకుల పేర్లు వెల్లడించాలని కవితపై ఈడీ, సీబీఐల నుంచి తీవ్రమైన ఒత్తిడి ఉందని, ఈ విషయాన్ని ఆమె తమతో పంచుకున్నారన్నారు. ఇతర నాయకుల పేర్లు చెప్పాలని ఒత్తిడి తేవడం అనైతికం, చట్టవిరుద్ధం, రాజ్యాంగవిరుద్ధమని మండిపడ్డారు. తీహార్ జైల్లో ఆమె ధైర్యంగా ఉన్నారన్నారు. ఈ కేసుతో తనకు సంబంధం లేదని, తాను నిర్దోషినని, అలాగే పిల్లల తల్లిని అని, తనపై అధికార పార్టీ రాజకీయ కుట్రతో ఇరికించిందని చెబుతూ కవిత బెయిల్ పిటిషన్ వేసిందని గుర్తు చేశారు. ఆమెపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7ను సీబీఐ ఎలా ప్రయోగించింది? అని ప్రశ్నించారు. హేమంత్ సోరెన్, మనీశ్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్లను కూడా అన్యాయంగా అరెస్ట్ చేశారని విమర్శించారు. అదే కేసులో ఒకరికి బెయిల్ దొరికిన తర్వాత... కవిత బెయిల్ను విచారణ సంస్థలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కవితపై రాజకీయ కక్షతోనే మద్యం పాలసీ కేసులో ఇరికించారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీబీఐ, ఈడీ వంటి విచారణ సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను అణచివేసే ప్రయత్నాలు చేస్తోందని బీజేపీపై ఆరోపణలు గుప్పించారు. ఈ కేసులో కవిత వద్ద ఒక్క రూపాయిని కూడా గుర్తించలేదన్నారు. మద్యం పాలసీ కేసు క్రైమే కాదన్నారు. తమ రెవెన్యూ పెంచుకోవడానికి ఢిల్లీ ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని తీసుకు వచ్చిందని, ఇందులో తప్పేముందన్నారు. అలాంటప్పుడు ఇందులో నేరం ఎక్కడ జరిగింది? అని ప్రశ్నించారు.

# రేవంత్ కేబినెట్ విస్తరణ, వాళ్లకే ఛాన్స్!



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంతడ్డి కేబినెట్లో బెర్త్ కోసం అప్పుడే లాబీయింగ్ మొదలైందా? చోటు దక్కని సీనియర్లు ఈసారి మంత్రి పదవులపై కన్నేశారా? దీనికోసం ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్నారా? వివిధ జిల్లాల నుంచి కీలక నేతలు రేసులో ఉన్నారా? తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం కాంగ్రెస్ పెద్దలతో పలువురు సీనియర్లు మంతనాలు జరిపినట్టు సమాచారం. కాకపోతే లోక్సభ ఎన్నికల ఫలితాలు తర్వాత ఈ అంశం ఓ కొలిక్కిరావచ్చని తెలుస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరలో కేబినెట్ విస్తరణ ఉంచవచ్చనే సంకేతాలు లేకపోలేదు. ఈసారి ఏ జిల్లాకు ప్రాధాన్యత ఇస్తారనేది తెలంగాణ కాంగ్రెస్లో హాట్ హాట్గా చర్చ జరుగుతోంది. రాజ్యాంగం పద్దతి ప్రకారం సీఎంతో కలిసి 18 మందికి మించరాదు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిసి 12 మంది మంత్రులున్నారు. మరో ఆరుగురు ఛాన్స్ ఉందన్నమాట. హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్నగర్ జిల్లాలకు ఛాన్స్ ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీసీ, ముదిరాజ్, మైనార్టీ వర్గాలతో కలిసి మొత్తం ఆరుగురికి అవకాశం ఇవ్వడం ఖాయం.లోక్సభ ఎన్నికల ఫలితాలు, ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా పదవులు ఉంటాయని గతంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు చెప్పుకొచ్చారు. సరైన పనితీరు కనబరచని మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. రేవంత్ కేబినెట్లో ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నారు. నల్గొండ, వరంగల్, కరీంనగర్ నుంచి ఇద్దరేసి మంత్రులున్నారు. ఖమ్మం నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉన్నారు. నల్గొండ నుంచి ఉత్తమ్కుమార్, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, వరంగల్ నుంచి కొండా సురేఖ, సీతక్క, కరీంనగర్ నుంచి పొన్నం ప్రభాకర్, శ్రీధర్బాబు ఉన్నారు. ఇక హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేలు ఎవరు లేరు. బీఆర్ఎస్ నుంచి ఎవరైనా వస్తే వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.
ఇక రంగారెడ్డి జిల్లా విషయానికొస్తే పరిగి ఎమ్మెల్యే రామ్మోహనడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఈ రేసులో ఉన్నారు. ఈ వ్యవహారమంతా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు జులైలో జరగాలి. కానీ ఆ సమయంలో జరిగే ఛాన్స్ లేదు. ఎందుకంటే రైతుబంధు పథకానికి నిధులు ఆగస్టులో వేస్తామని రేవంత్ సర్కార్ చెప్పింది. ఆ లెక్కన చూస్తే సెప్టెంబరులో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగడం ఖాయమని పలువురు నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# పీసీసీ ‘పీఠ’ ముడి

- కర్ణాటకలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకె శివకుమార్ కేపీసీసీ అధ్యక్షుడు
- ఇక్కడ తనకు పీసీసీ పీఠం అప్పగించాలని భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ పీసీసీ నూతన అధ్యక్షుడు ఎవరు ? ముఖ్యమంత్రిగా, పీసీసీ అధ్యక్షుడుగా జోడు పదవులు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డిని తప్పించి పీసీసీ పీఠాన్ని కొత్త వ్యక్తికి అప్పగిస్తారా ? అంటే ఢిల్లీ స్థాయిలో జరుగుతున్న లాబీయింగ్ లు చూస్తే నిజమేనని అనిపిస్తుంది. పీసీసీ పీఠం కొరకు రేవంత్, మల్లు భట్టివిక్రమార్క వర్గాలు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నాయి. సీనియర్ నాయకులు ఒక వైపు. రేవంత్ వర్గం ఒకవైపు మోహరించారు. కర్ణాటకలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకె శివకుమార్ కేపీసీసీ అధ్యక్షుడుగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ తనకు పీసీసీ పీఠం అప్పగించాలని భట్టి విక్రమార్క కోరుతున్నారు. ఇటీవల ఖమ్మం లోక్ సభ సీటు తన భార్యకు ఇవ్వాలని తీవ్ర ప్రయత్నాలు చేసిన భట్టి ఇప్పుడు పీసీసీ పీఠం డిమాండ్ చేస్తున్నాడు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత టీపీసీసీకి కొత్త అధ్యక్షుడు వస్తాడని అధిష్టానం సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో రాహుల్ కు సన్నిహితులుగా ఉన్న వారితో ఆయనకు చెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల మంత్రి శ్రీధర్ బాబును కలిసిన భట్టి రాయ్ బరేలీలో రాహుల్ కు మద్దతుగా ప్రచారం పేరుతో రాహుల్ ను ఒప్పించుకుని పీసీసీ పీఠం దక్కించుకునేందుకు వెళ్లారని ప్రచారం నడుస్తున్నది. ఇటీవల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో బెంగళూరులో సమావేశమైన సందర్భంగా కూడా తనకు పీసీసీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని భట్టి కోరినట్టు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే భట్టికి హామీ ఇచ్చినట్టు కూడా తెలుస్తున్నది. ఇక మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్కుమార్రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్బాబు కూడా భట్టి విక్రమార్క మద్దతు పలుకుతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రిగా రెడ్డి, డిప్యూటీ సీఎం, స్పీకర్లుగా ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్న నేపథ్యంలో పీసీసీ పీఠం బీసీకి అప్పగించాలంటూ రేవంత్ వర్గం తమకు నమ్మకస్తుడయిన ప్రస్తుత పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్కుమార్గౌడ్ ను ముందుకు తీసుకువచ్చింది. అదే సామాజిక వర్గానికి చెందిన మధు యాష్కీ గౌడ్ రేసులో ఉన్నా మహేష్ కుమార్ గౌడ్ కే రేవంత్ వర్గం మద్దతు పలుకుతున్నది. పీసీసీ రేసులో రేవంత్, భట్టిలలో ఎవరు విజేతగా నిలుస్తారో చూడాలి.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండె విఠల్కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎమ్మెల్సీ ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. పిటిషన్ విచారణను జులైకి వాయిదా వేసింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి 2022లో విఠల్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. రాజేశ్వర్ రెడ్డిని పోటీ నుంచి తప్పించడమే లక్ష్యంగా విఠల్ ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రాజేశ్వర్ రెడ్డి నామినేషన్ ఉపసంహరణకు గురైంది. దీనిపై రాజేశ్వర్ రెడ్డి అప్పుడే హైకోర్టుకు వెళ్లారు. తాను నామినేషన్ను ఉపసంహరించుకోలేదని, కాబట్టి విఠల్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోర్టును కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ ఇటీవల తీర్పు ఇచ్చింది. తాజాగా సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో విఠల్కు ఊరట లభించింది.

# బోనస్ బోగసేనా?...

- రోడ్డెక్కి నిరసన తెలిపిన బిఆర్ఎస్..
- ప్రభుత్వ తీరుపై ధర్నాలు, రాస్తారోకోలు
- సన్న వరి ధాన్యం పండించిన రైతులకే బోనస్ సరికాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ధాన్యం మద్దతు ధరలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు ధర్నాలు రాస్తారోకోలతో ప్రభుత్వ తీరును నిరసించారు. కరీంనగర్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ధర్నా చేయగా కోరుట్ల, జగిత్యాల లో రైతులతో కలిసి ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంటల సంజయ్, డాక్టర్ ఎం.సంజయ్ ధర్నా రాస్తారోకో చేశారు. సన్నరకం వడ్లకే బోనస్ ఇస్తామనే నిబంధనలు పెడితే ఊర్కోమన్నారు. తెలంగాణలో ఎక్కువగా రైతులు దొడ్డు రకం వడ్లు పండిస్తారని, సన్నం, దొడ్డు తేడా లేకుండా రైతులు పండించిన పంటకు మద్దతు ధర తోపాటు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని, ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్– గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి, అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబరోసా, మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామన్నారని తెలిపారు. హామీలేవీ నిలబెట్టుకోకపోవడం వల్లే రైతుల పక్షాన ధర్నా చేస్తున్నామని చెప్పారు. రుణమాఫీ తోపాటు ప్రతి రైతు అకౌంట్లో ఎలాంటి నిబంధనలు లేకుండా క్వింటాలుకు రూ.500 రు బోనస్ వేయాలని డిమాండ్ చేసారు.ఓట్లు పడగానే సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చాడని కేవలం సన్నరకానికే రూ.500 బోనస్ ఇస్తాననడం మోస పూరిత చర్య అన్నారు.
కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్లను గుర్తించే విధానం లేదని..ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చినా ఇప్పటి వరకు 33 లక్షల టన్నులే కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు సజావుగా సాగడంలేదన్నారు. తాము ఉన్నప్పుడు 95 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నామని గుర్తు చేసారు. తెలంగాణ లో పంట దిగుబడి తగ్గిందా? లేదంటే రైతులు ప్రైవేటుకు అమ్ముకున్నారా? వెల్లడించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని తడిచిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల ఆగ్రహం చవిచూడక తప్పదని హెచ్చరించారు.



కోనరావుపేటలో అన్నదాతల ఆందోళన

రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిఆర్ఎస్ కార్యకర్తలతోపాటు రైతన్నలు ఆందోళనకు దిగారు. ధాన్యం కొనుగోళ్ళలో జాప్యాన్ని నిరసిస్తూ కోనరావుపేట మండలం కేంద్రంలో అన్నదాతలు రోడ్డుపై బైఠాయించి అధికారుల తీరు ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. 45రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం తడిసిందని, నాణ్యత లేదని రకరకాల కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. తరుగు, తేమ పేరుతో ఇబ్బందులు పెట్టొద్దని ఓ వైపు ప్రభుత్వం చెబుతుంటే స్థానికంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రకరకాల కొర్రీలు పెట్టి కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు రావాలని, ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో గంటకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసులు అక్కడికి చేరుకుని రైతులను సముదాయించి దాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిని డిస్‌క్వాలిఫై చేయాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ సీఈఓ వికాస్ రాజ్ను బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు శుక్రవారం కలిశారు. లోక్సభ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని డిస్క్వాలిఫై చేయాలని సీఈఓకు ఫిర్యాదు చేశారు. ఈ ఎన్నికల్లో ఒక్కో ఓటర్కు ఆయన రూ. 500లు పంపిణీ చేశారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పోలింగ్ బూత్ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్లలో ఒక్కో గ్రామానికి డబ్బులు పంపిణీ చేశారని చెప్పారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చేగుంట ఎస్ఐ ఒక్క కారును పట్టుకున్నారని.. అందులో డబ్బులు దొరికాయని అన్నారు. సీపీ సిద్దిపేట, ఎస్పీ మెదక్కు సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు.ఎర్రవల్లి ఫామ్ హౌస్లో హరీష్ రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారని ఆరోపించారు. రూ. 84లక్షలు 27 పోలింగ్ బూత్లకు పంపిణీ చేసే డబ్బులు ఒక్క కారులో దొరికాయని ఆరోపణలు చేశారు. రూ. 84లక్షల డబ్బులను అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఖాతాలో వేసి డిస్క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఎఫ్ఐఆర్లో వెంకట్రామిరెడ్డిని 5గా చేర్చారని.. ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని రఘునందన్ రావు తెలిపారు.

## జాతీయ రహదారి 65పై 17 బ్లాక్ స్పాట్స్
# జాగ్రత్తలు తీసుకోవాలి

**రోడ్డు ప్రమాదాలను నివారించే చర్యలు వేగ నియంత్రణ చర్యలకు ఆదేశాలు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రహదారులలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి చెందిన రహదారుల అధికారులు, జాతీయ రహదారుల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారితో చర్చించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి విజయవాడ వెవు వెళ్లే జాతీయ రహదారి 65 పై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి, అందుకు సంబంధించిన కారణాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, ఆ రహదారి గుండా తరచూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అధికారులు వివరించారు. హైదరాబాద్–విజయవాడ వైపునకు వెళ్లే జాతీయ రహదారి 65పై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న 17 బ్లాక్ స్పాట్ ప్రాంతాలను అధికారులు గుర్తించినట్లుగా మంత్రికి వివరించారు. అవి చౌటుప్పల్, చిట్యాల, పెదకాపర్తి, కట్టంగూర్, ఇనుపాముల, టేకుమట్ల, జనగామ క్రాస్ రోడ్స్, దురాజ్ పల్లి జంక్షన్, ముకుందాపురం, అకుపాముల, కోమరబండ క్రాస్ రోడ్స్, కటకం గూడెం, మేళ్లచెరువు, శ్రీరంగాపురం, నవాబ్ పేట జంక్షన్, రామాపురం క్రాస్ రోడ్స్ తోపాటు మొత్తం 17 బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించినట్లుగా మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద తీసుకోవాలని జాగ్రత్తల గురించి మంత్రి అధికారులకు సూచించారు. అదేవిధంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వేగ నియంత్రణకు సంబంధించినటువంటి చర్యలను కూడా వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. దీంతో రోడ్ల ప్రమాదాలను నివారించడానికి అవకాశముందని తెలిపారు. రహదారిపై పలు చోట్లా జంక్షన్ల అభివృద్ధి, అండర్ పాస్ లు, సర్వీసు రోడ్లు, ఆరు లేన్ల నిర్మాణానికి సంబంధించినటువంటి ప్రణాళికలను కూడా తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# బీఆర్ఎస్‌కు సపోర్టుగా విజయశాంతి వ్యాఖ్యలు

**మారిన రాములమ్మ రాజకీయం**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఉండదంటూ కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు దక్షిణాదిన సహజమని అన్నారు. బీఆర్ఎస్కు సపోర్టుగా విజయశాంతి – మారిన రాములమ్మ రాజకీయం బీఆర్ఎస్కు రాములమ్మ సపోర్ట్ రాజకీయాల్లో కొంత కాలంగా సైలెంట్ గా ఉన్న విజయశాంతి హఠాత్తుగా బీఆర్ఎస్కు మద్దతుగా తెరపైకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండడం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానమనినారు. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్తిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ రెడ్డి గారి ప్రకటన భావం అని చెప్పుకొచ్చారు. నిజానికి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ నేతలే కాదు కాంగ్రెస్ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే విజయశాంతి కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుందని బీజేపీ నేతలే అర్థం చేసుకోలేదన్నట్లుగా సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఎన్నికలకు ముందు ఆమె బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆమెను పట్టించుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆమె పేరు పరిగణనలోకి తీసకోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. కనీసం ప్రచారానికి కూడా పిలువలేదు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి సొంత పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్ లో విలీనం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరవున ఎంపీగా గెలిచారు. పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ లో పోరాడారు. తెలంగాణ ఇస్తే టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత అలా చేయలేదని విజయశాంతి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తరవున మెదక్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకపోయినప్పటికీ.. కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీలో చేరినా ఎన్నికల వరకూ ఉండలేదు. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ కాంగ్రెస్సేనని అనుకుని మళ్లీ ఆ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలు మారడం వల్ల ఆమెకు రాజకీయాల్లో ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. తాజాగా బీఆర్ఎస్కు మద్దతుగా మాట్లాడుతూండటం ఆసక్తికరంగా మారింది.

# వడ్లు కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలం..



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బోగస్ ప్రభుత్వంగా మారిపోయిందని విమర్శలు గుప్పించారు. వడ్లు కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. ఎప్పుడు పడిపోతుందో.. తెలియని ప్రభుత్వాన్ని రేవంత్ నడుపుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. తాము కాంగ్రెస్తో కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీజేపీతో టచ్లో ఉన్నారన్నారు. సివిల్ సప్లై శాఖామంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వడ్లు కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయ్యాక.. సన్న బియ్యానికి మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామనటం అన్యాయమని ఏలేటి మహేశ్వర్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కవితను మద్యం పాలసీ కేసులో
# అన్యాయంగా ఇరికించారు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విపక్ష నాయకులను అణచివేయాలనే ఆలోచనలో భాగంగానే కవితని అన్యాయంగా మద్యం పాలసీ కేసులో ఇరికించారని బీఆర్ఎస్ సీనియర్ నేత బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం తీహార్ జైల్లో కవితతో ములాఖత్ అయిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా.. తలవంచకుండా పోరాటం చేస్తామన్నారు. కవిత మానసికంగా బలంగా ఉన్నారన్నారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో కవిత ఉన్నట్లు చెప్పారు. బీజేపీకి ఎవరూ ఎదురు ఉండకూడదనే ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసు ఒక కేసే కాదు.. అదొక పాలసీ మాత్రమే అన్నారు. మద్యం పాలసీ కేసును బూచిగా చూపించి తెలంగాణలో బీఆర్ఎస్, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కేసులతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేయొచ్చనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారని... కానీ భయపడే ప్రసక్తే లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతినడం ఖాయమన్నారు. బీజేపీ 220 సీట్లు కూడా దాటదని జోస్యం చెప్పారు. ఢిల్లీలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే అన్నారు.



- విదేశాలకు వెళ్లిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- తీర్థ యాత్రలు చేస్తున్న చంద్రబాబు
- విదేశాలు తిరిగివచ్చిన తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఫలితాలకు 20రోజుల సమయం
- వేసవిలో చల్లని ప్రాంతాలకు టూర్ ప్లాన్

# నేతల యాత్రలు

సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో వేసవికాలం సేద దీర్చుకోవడానికి రాజకీయ నేతలు కుటుంబ సభ్యులతో తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు విహారయాత్రలకు బయలుదేరారు. ప్రధానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తీర్థయాత్రలకు బయలుదేరి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు విహారయాత్రలకు వెళ్లారు. ఇతర రాజకీయ ప్రముఖుల సైతం తమ కుటుంబ సభ్యులతో తీర్థయాత్రలకు, విహారయాత్రలకు బయలుదేరారు. గతంలో మరెన్నో లేని విధంగా రాజకీయ నేతలు తీర్థయాత్రలకు విహారయాత్రలకు బయలుదేరడం సర్వత్ర రాజకీయ చర్చ ప్రారంభమైంది.

## లండన్‌లో జగన్



ఎన్నికల ప్రచారం, రోడ్ షోలతో బిజీగా గడిపిన ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎన్నికలు ముగియడంతో రిలాక్స్ మూడ్లోకి వెళ్లారు. విరామ సమయంలో కుటుంబంతో గడిపేందుకు ఆయన విదేశాలకు వెళ్లనున్నారు.
తాజాగా జగన్ విదేశాలకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో ఈనెల 17 నుంచి జూన్ 1 వరకు జగన్ కుటుంబ సభ్యులతో కలిసి విదేశాల్లో పర్యటించనున్నారు. కుటుంబ సమేతంగా జగన్ లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాలలో పర్యటించనున్నట్లు తెలిసింది. అక్కడే దాదావు 14 రోజుల పాటు గడపనున్నారు. ఎన్నికల కౌంటింగ్కు మూడు రోజుల ముందు తిరిగి ఎపి రాష్ట్రానికి రానున్నారు.


## హాలిడే ట్రిప్‌కు ఏర్పాట్లు



ఏ లీడర్ ఏ ప్రాంతానికి హాలీ డే ట్రిప్గా వెళ్తామనేది స్పష్టంగా చెప్పకపోయినా వారం రోజుల పాటు మాత్రం రిలాక్స్ కాక తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ప్రచారం ముగియడంతోనే సీఎం రేవంతడ్డి ఫుట్బాల్ ఆడుతూ సేదతీరారు. ఇదే తరహాలో ఆ పార్టీ నేతలు కూడా ఈ వారంలోనే టూర్ కోసం ప్లాన్ చేసుకుంటున్నారు. తాజా పోలింగ్పై పార్టీ నాయకత్వంతో రివ్యూ కంప్లీట్ అయిన తర్వాత రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. మిగిలిన నేతలు మాత్రం నియోజక వర్గాలలోనే
పార్టీనేతలు కొందరు విహార యాత్రకు వెళితే, మిగిలిన నేతలు మాత్రం నియోజక వర్గాలలోనే ఉండి, పార్టీ క్యాడర్ తో మమేకం ఆవుతున్నారు. గత ఎన్నికలలో పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు, నేతలని కలుస్తున్నారు. అసలే పెళ్లిళ్ళ సీజన్ కావడంతో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు హాజరవుతూ బీజీగా గడువుతున్నారు.

## అభ్యర్థుల్లో అదే ఆందోళన

ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల్లో కొంతమంది కచ్చితంగా గెలుస్తామని ధీమాతో ఉండగా, మరికొంతమంది ఈసారి ఓడిపోతామేమో అన్న ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. పోలింగ్ ముగిసిన తర్వాత రిలాక్స్ అవుతున్నట్లు బయటకి కనిపిస్తున్నప్పటికీ అభ్యర్థుల్లో మాత్రం లోలోపల గెలువు ఓటముల గురించే ఆలోచిస్తున్నారు. పోలింగ్ సరళిని చూసిన తర్వాత నియోజకవర్గాలలో అభ్యర్థులు పోలింగ్ సరళిని విశ్లేషించుకుంటున్నారు. పోలింగ్ శాతం పెరగడం, పోలింగ్ జరిగిన తీరు ఎలాంటి పరిణామాలకు దారిస్తుందోనని వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకులు ఆందోళన చెందుతున్నారు.



పార్టీల పరంగా నియోజకవర్గాలలో తమ బలం, బలహీనతలను అంచనా వేసుకుంటూ గెలువు ఓటములపై అభ్యర్థులు విశ్లేషించుకున్నారు. ఇప్పటికే కొంతమంది అభ్యర్థులు గెలువు ఓటములపై ఓ స్పష్టమైన అంచనాకు రాగా, మరికొంతమంది కొంచెం అటు ఇటూగా ఉన్నారు.

## తీర్థ యాత్రలు చేసిన చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలకు సమయం ఉండడంతో గతంలో మరెన్నో లేని విధంగా చంద్రబాబు నయుడు సైతం తీర్థ యాత్రలకు వెళ్లారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతిలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని అనంతరం మహారాష్ట్రలోని కొల్హాపూర్ అమ్మవారిని దర్శించుకుని, షిరిడీలో సాయినాధుని కృపాపకు పాత్రులయ్యారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని కుటుంబ సభ్యులతో గడువుతున్నారు. ఎన్నికల రిజల్ట్ కు ఇంకా సమయం ఉండడంతో చంద్రబాబు నాయుడు ఇతర ఆలయాలకు వెళ్ళవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా నారా చంద్రబాబు నాయుడు తీర్థయాత్రలకు వెళ్లి దర్శనాలు చేసుకోవడం పట్ల రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి అవిశ్రాంతంగా పనిచేసిన రాజకీయ పార్టీల నేతలు, అధికారులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ప్రధానపార్టీల అభ్యర్థులు నాయకులు కాలికి బట్టకట్టకుండా ప్రచారం చేశారు. పోలింగ్ ముగియడంతో ఓటింగ్ సరళిపై లెక్కల్లో మునిగి తేలారు. పోలింగ్ బూత్ ల వారిగా పోలైన ఓట్లు అనుకూల ప్రతికూల ఓట్లపైన ఆరా తీస్తున్నారు. కూడికలు తీసివేతలతో ఎవరికి వారే గెలువు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దాదావు రెండు నెలలుగా కుటుంబసభ్యులకు దూరంగా బిజీగా గడిపిన నేతలు రెండు వారాలపాటు విహార యాత్రలకు బయలు దేరుతున్నారు.

పోలింగ్ ముగిసిపోవడంతో నాలుగు రోజులు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారు. ఎలాగూ ఓట్ల లెక్కింపునకు ఇంకా దాదావు ఇరవై రోజుల టైమ్ ఉండడంతో ఇక చేసేదేమీ లేక టూర్లకు ప్లాన్లు వేసుకుంటున్నారు. కొందరు విదేశాలకు వెళ్లేందుకు రెడీ అవుతుండగా మరికొందరు ఇతర రాష్ట్రాల్లోని టూరిస్టు స్పాట్లకు వెళ్లాలనుకుం టున్నారు. సమ్మర్ వేడికి తగినట్లుగా కేరళ, ఊటీ, కొడైకెనాల్, మనలి, హిమాచల్ప్రదేశ్ తదితర ప్లేస్లకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నారు..ఆయా పార్టీల అగ్రనేతలు, అభ్యర్థులు అమెరికా, లండన్, వియత్నాం వంటి దేశాల్లో సేద తీరేందుకు ఇప్పటికే ఫ్లైట్ టికెట్లు సైతం బుక్ చేసుకున్నారని తెలుస్తుంది. నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు నాలుగైదు రోజుల తర్వాత ప్రచారంలోకి వెళ్లాలనుకుంటున్నారు.

## అనుచరులతో కలిసి కొచ్చిన్ వెళ్లిన పొంగులేటి



రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ ముగియడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం కొచ్చిన్కు వెళ్లారు. ఆయనతో ఎంఎల్ఎ తెల్లం వెంకట్రావు, మాజీ ఎంఎల్ఎలు పైలెట్ రోహిత్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, అనుచరులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, ఆదినారాయణలతో పాటు 106 మంది పొంగులేటితో కలిసి కొచ్చిన్కు బయలుదేరి వెళ్లారు.

## పర్సనల్ పనులపై ఫోకస్

సొంత పనులను సైతం మానుకుని పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి నెల రోజుల పాటు గ్రామాల్లో తిరిగిన పార్టీల లీడర్లు ఇప్పుడు పోలింగ్ ప్రక్రియ ముగిసిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంతకాలం పెండింగ్లో ఉన్న పనులను చక్కదిద్దుకోవడంపైనా, కుటుంబ సభ్యులకు తగిన సమయాన్ని కేటాయించడంపైనా ఫోకస్ పెట్టనున్నట్లు పలువురు లీడర్లు వ్యాఖ్యానించారు. కుటుంబ సమేతంగా రిసార్టులు, ఫామ్ హౌజ్లు, పొరుగు రాష్ట్రాల్లోని విడిది ప్రాంతాలకు వెళ్లేలా ప్లాన్ చేసుకుంటున్నారు. కనీసం వారం రోజులైనా రిలాక్స్ అవ్వాలనే మూడ్లోకి వెళ్లిపోయారు. ఎన్నికల కారణంగా రోజుకు 16–18 గంటలు పనిచేశామని, సొంతంగా తాము పోటీ చేసినప్పటికంటే తమ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించుకోడానికే ఇప్పుడు ఎక్కువ కష్టపడ్డామన్నారు.

### కుటుంబ సభ్యులతో గడువుతున్న అభ్యర్థులు

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ ముఖ్యనేతలు దాదావు రెండు నెలల పాటు విరామం లేకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి ఇప్పుడు కొంచెం విరామం దొరకడంతో ఎక్కువగా కుటుంబ సభ్యులతో గడిపేందుకు సమయం కేటాయిస్తున్నారు. రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న సొంత పనులను చక్కదిద్దుకోవడంపైనా, కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కుటుంబ సమేతంగా సేదతీరేందుకు పార్కులు, రిసార్టులకు వెళుతున్నారు.

### శీతల ప్రదేశాలకు హాలిడే ట్రిప్పులు

ప్రస్తుతం ఎండాకాలం కావడంతో ఇతర రాష్ట్రాల్లో శీతల ప్రదేశాలకు హాలీ డే ట్రిప్పులకే వెళ్లేందుకు నేతలు ఆసక్తి కనబరుస్తున్నారు. కౌంటింగ్కు మూడు వారాల సమయం ఉంటంతో కనీసం వారం రోజులైనా సేదతీరాలని అభ్యర్థులు, నాయకులు భావిస్తున్నారు. ఎక్కువగా కేరళ, ఊటీ, కొడైకెనాల్,కులు మనాలి,కొచ్చిన్, గోవా, హిమాచల్ప్రదేశ్ తదితర ప్రదేశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

### తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికపై దృష్టి

నల్లగొండ, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన పలువురు లీడర్లు మాట్లాడుతూ, పార్టీ ఆదేశాల మేరకు పనిచేశామని, తమ శక్తి మొత్తాన్ని ప్రచారానికే వినియోగించామని, ఇప్పుడు రీఫ్రెష్ కావడానికి ఆలోచించక తప్పదన్నారు.

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నేతలు మాత్రం నాలుగైదు రోజుల పాటు సొంత నియోజకవర్గానికి దూరంగా వెళ్ళిపోతామని, ఈ నెల 27 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ జరగనున్నందున ఆ ప్రచారంలోకి దిగుతామన్నారు. కాంగ్రెసర్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అభ్యర్థిగా నిలబడినందున ఈ ప్రాంతంలో ఆయనను గెలిపించుకోడానికి క్యాంపెయిన్లో పాల్గొంటామన్నారు.

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

## మరో కోహ్లి కమింగ్: విరాట్



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి తన గారాలపట్టి వామిక గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తండ్రికి తగ్గట్లుగానే వామిక బ్యాటుతో ధనాధన్ షాట్లు ఆడుతుందని చెప్పాడు. ఆర్సీబీ ఇన్సైడర్ షోలో మిస్టర్ నాగ్స్ చేసిన ఇంటర్వ్యూలో కోహ్లి పాల్గొన్నాడు. నాగ్స్ ఎప్పటిలానే కోహ్లితో కలిసి షోనూ సందడిగా నడిపించాడు. ఇంటర్వ్యూ ప్రారంభంలో కోహ్లిని నాగ్ ఆటపట్టించాడు. తను కామన్ మ్యాన్ అని, కామెంటేటర్ కాదని, తనతో స్నేహం చేస్తారా అని నాగ్ అడిగాడు. దీనికి కోహ్లి నవ్వు ఆపుకోలేకపోయాడు. ఇటీవల సునీల్ గవాస్కర్ వంటి వ్యాఖ్యాతలకు కోహ్లి ఘాటుగా బదులిచ్చిన విషయం తెలిసిందే. కోహ్లి స్ట్రైక్రేటుపై వ్యాఖ్యాతలు చేసిన విమర్శలకు విరాట్ బ్యాటుతో పాటు మాటలతోనూ బదులిచ్చాడు.

ఇది చర్చనీయాంశంగా మారింది. దీనిపై నాగ్స్ ఇండైరెక్టా కోహ్లిని సరదాగా ప్రశ్నించాడు. భారత ఫుట్బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రి రిటైర్మెంట్ గురించి కోహ్లి మాట్లాడాడు. ఛెత్రి తనని అత్యంత సన్నిహితుడని, రిటైర్మెంట్ను ప్రకటించే ముందు తనతో చెప్పాడని అన్నాడు. "సునీల్ ఛెత్రి నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్. రిటైర్మెంట్ ప్రకటించే ముందు నాతో ఆ విషయాన్ని చెప్పాడు. గత కొన్నేళ్లుగా మా స్నేహం కొనసాగుతోంది. అతను ఎంతో మంచి వ్యక్తి" అని కోహ్లి పేర్కొన్నాడు.

జూన్ 6న కువైట్తో జరిగే ప్రపంచకప్ అర్హత మ్యాచ్ అనంతరం రిటైర్కానున్నట్లు సునీల్ ఛెత్రి బుధవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఫ్యామిలీ గురించి నాగ్స్ ప్రశ్నించగా కోహ్లి బదులిచ్చాడు. అందరూ బాగున్నారని చెప్పాడు. తన కూతురు వామిక గురించి ప్రత్యేకంగా మాట్లాడాడు.

"మా కూతురు బ్యాటు పట్టింది.

బ్యాటును స్వింగ్ చేస్తూ ఎంజాయ్ చేస్తుంది. అయితే కెరీర్లో ఏం ఎంచుకోవానేది పూర్తిగా వామిక ఇష్టమే" అని కోహ్లి అన్నాడు. దీనికి నాగ్ స్పందిస్తూ.. ఐపీఎల్లో విరాట్ కోహ్లి, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్లో వామిక అని అన్నాడు. విరాట్ కోహ్లి-అనుష్క శర్మకు ఇద్దరు సంతానం. కూతురు వామికకు మూడేళ్లు కాగా, కుమారుడు అయాన్ వయసు మూడు నెలలు. కుటుంబ విషయంలో కోహ్లి ఎంతో గోప్యంగా ఉంటాడు.

### టీ20 వరల్డ్ కప్ వార్మప్ మ్యాచుల షెడ్యూల్ విడుదల..

# భారత్‌కు ఒకే ఒక వార్మప్ మ్యాచ్

- ఈ నెల 27వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు వార్మప్ మ్యాచులు
- అమెరికా, ట్రినిడాడ్ అండ్ టోబాగో వేదికల్లో మ్యాచ్‌లు ఉంటాయన్న ఐసీసీ
- జూన్ 1న బంగ్లాదేశ్‌తో టీమిండియా వార్మప్ మ్యాచ్









2024 టీ20 ప్రపంచకప్కు సర్వం సిద్ధమైంది. జూన్ 1వ తేదీ నుంచి టీ20 వరల్డ్కప్ మ్యాచ్లు ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. తాజాగా ఐసీసీ వార్మప్ మ్యాచుల షెడ్యూల్ విడుదల చేసింది. దీనిలో భాగంగా జూన్ 1వ తేదీన బంగ్లాదేశ్తో టీమిండియా వార్మప్ మ్యాచ్లో తలపడనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. అయితే ఆ మ్యాచ్కు వేదికను త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపింది.

ఇక ఈ టోర్నీలో మొత్తం 20 జట్లు, 5 గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. ఇందులో 17 జట్లు వార్మప్ మ్యాచ్లు ఆడనున్నాయి. ఆ మ్యాచ్లు ఈ నెల 27వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జరగనున్నాయి. అమెరికా, ట్రినిడాడ్ అండ్ టోబాగో వేదికల్లో మ్యాచ్లు ఉంటాయని ఐసీసీ వెల్లడించింది.

టెక్సాస్లోని గ్రాండ్ ప్రైరీ క్రికెట్ స్టేడియం, ఫ్లోరిడాలోని బ్రోవార్డ్ కౌంటీ స్టేడియం, క్వీన్స్ పార్క్ ఓవల్, ట్రినిడాడ్లోని బ్రియాన్ లారా క్రికెట్ అకాడమీలో 16 వార్మప్ మ్యాచ్లు జరగనున్నాయి. క్వీన్స్ పార్క్ ఓవర్ల్ లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య మే 30వ తేదీన జరగనున్న మ్యాచ్ కు ప్రేక్షకులను అనుమతించరు. డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్, పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు మాత్రం వార్మప్ మ్యాచ్లు ఆడవు. ఇంగ్లండ్, పాకిస్థాన్ మధ్య ఈ నెల 22వ తేదీ నుంచి నాలుగు మ్యాచ్ల టీ20 సిరీస్ జరగనుంది. ఇక న్యూజిలాండ్ తన తొలి మ్యాచ్ను జూన్ 8వ తేదీన ఆఫ్ఘనిస్థాన్తో ఆడనుంది.

# ఆర్సీబీ డ్రెస్సింగ్ రూమ్‌లో ధోనీ సందడి

- చిన్నస్వామి స్టేడియంలో శనివారం ఆర్సీబీ, సీఎస్కే మధ్య కీలక పోరు
- ఇప్పటికే బెంగళూరు చేరుకున్న సీఎస్కే.. ప్రాక్టీస్‌తో ఫుల్ బిజీ
- ఈ క్రమంలో ఆర్సీబీ డ్రెస్సింగ్ రూమ్కి వెళ్లిన సీఎస్కే మాజీ కెప్టెన్ ధోనీ
- ఆ సమయంలో తీసిన వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్టు చేసిన ఆర్సీబీ



చిన్నస్వామి స్టేడియంలో శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ప్లేఆఫ్స్కు వెళ్లాలంటే ఆర్సీబీకి ఈ మ్యాచులో మంచి విజయం తప్పనిసరి. అదే సమయంలో సీఎస్కేకు కూడా బెంగళూరును ఓడించాల్సిన పరిస్థితి. ఒకవేళ ఈ పోరులో చెన్నై భారీ మార్జిన్తో ఓడితే మొదటికే మోసం వస్తుంది. సో.. రెండు జట్లకు ఈ మ్యాచ్ డూ ఆర్ డై లాంటిదన్నమాట. ఈ కీలక మ్యాచుకు ముందు ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ కీలక పోరు కోసం ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు బెంగళూరుకు చేరుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే చిన్నస్వామి స్టేడియంలో ప్రాక్టీస్ కూడా మొదలెట్టింది. ఈ క్రమంలో సీఎస్కే మాజీ కెప్టెన్ ధోనీ ఆర్సీబీ డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లాడు.

అక్కడ ఎంఎస్డీ కాసేపు సరదాగా గడిపాడు. ఆర్సీబీ ప్లేయర్లతో కలిసి టీ తాగాడు.

ఇలా తమ డ్రెస్సింగ్ రూమ్లో ధోనీ సందడి చేసిన వీడియోను ఆర్సీబీ జట్టు తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో పోస్టు చేసింది. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇదిలాఉంటే.. ఇప్పటికే ప్లేఆఫ్స్కు మూడు జట్లు అర్హత సాధించాయి. కోల్కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్, సన్రైజర్స్ హైదరాబాద్ నాకౌట్లోకి ఎంట్రీ ఇచ్చాయి.

గురువారం గుజరాత్ టైటాన్స్తో మ్యాచ్ రద్దు కావడంతో ఎస్ఆర్హెచ్కు ప్లేఆఫ్స్కు మార్గం సుగమమైంది. దీంతో నాలుగో బెర్త్ కోసం బెంగళూరు, చెన్నై మధ్య తీవ్ర పోటీ నెలకొంది. రేపటి మ్యాచ్తో ఈ ఉత్కంఠకు తెరపడనుంది.

# రోహిత్-హార్దిక్‌పై వేటు తప్పదు...: సెహ్వాగ్




ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ కథ భిన్నంగా సాగింది. ప్రత్యర్థి జట్లతో పోరు కంటే ఇంటి గొడవలతోనే సతమతమైంది. సీజన్ ప్రారంభానికి ముందు 'కెప్టెన్సీ మార్పు' నిర్ణయం జట్టుపై తీవ్ర ప్రతికూలత చూపించింది. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య నేతృత్వంలో ముంబై జట్టులో రెండు గ్రూప్లు ఏర్పడ్డాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ కథనాలకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు లేనప్పటికీ, ముంబై ఇండియన్స్ ప్రదర్శన చూస్తే అవి వాస్తవమే అనిపించింది.

ఈ సీజన్లో నాలుగు విజయాలు సాధించిన ముంబై ఇండియన్స్ 8 పాయింట్లతో పట్టికలో అట్టడుగున నిలిచింది. ఇవాళ సొంతమైదానంలో వాంఖడే వేదికగా లక్నో సూపర్ జెయింట్స్తో తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్లో నెగ్గి సీజన్ను విజయంతో ముగించాలని ముంబై భావిస్తోంది. అయితే ఐపీఎల్-2025 ముందు మెగా వేలం జరగనుంది.

ఈ సీజన్ అనంతరం ప్రతి జట్టు నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ముంబై ఇండియన్స్ మెగా వేలానికి ముందు నయా కెప్టెన్ హార్దిక్ పాండ్య, మాజీ సారథి రోహిత్ శర్మలను జట్టు నుంచి విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. దానికి గల కారణాలు వివరించాడు. సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రాను ముంబై రిటైన్ చేసుకుంటుందని పేర్కొన్నాడు. సెహ్వాగ్ వ్యాఖ్యలతో మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కూడా ఏకీభవించాడు.

"నాకో విషయం చెప్పండి. షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ కలిసి నటిస్తే, ఆ సినిమా హిట్ అవుతుందని కచ్చితంగా చెప్పగలరా? అలా కుదరదు. అందులో వాళ్లు చక్కగా నటించాలి, అలాగే కథ బాగుండాలి. ముంబై ఇండియన్స్లోనూ అంతే. స్టార్ ఆటగాళ్లంతా కలిసి ఉన్నా, గొప్పగా ఆడితేనే విజయం సాధించవచ్చు. రోహిత్ శర్మ ఓ సెంచరీ సాధించాడు. కానీ ముంబై ఓటమిపాలైంది. ఆ మ్యాచ్లో మిగిలిన ఆటగాళ్లు ఏం ప్రదర్శన చేశారు?"

"ఈ సీజన్ మొత్తం ఇషాన్ కిషన్ ఆడాడు. కానీ పవర్ప్లే ముగిసేలోపే వికెట్ కోల్పోతున్నాడు. ప్రస్తుతం ఇద్దరు మాత్రమే ముంబై ఇండియన్స్లో సత్తాచాటుతున్నారు. వాళ్లు జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్. రిటైన్ లిస్ట్లో వాళ్లిద్దరూ టాప్లో ఉంటారు. మిగిలిన మూడు, నాలుగు స్థానాల్లో ఎవరు ఎంపిక అవుతారో చూడాలి" అని వీరూ అన్నాడు. సెహ్వాగ్ వ్యాఖ్యలపై మనోజ్ తివారీ స్పందిస్తూ.. బుమ్రా, సూర్యను మాత్రమే రిటైన్ చేసుకోవాల్లని, వారిద్దరిలో ఒకరిని కెప్టెన్గా నియమించాలని అన్నాడు.

### ప్లే ఆఫ్స్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్

## డేంజర్ జోన్‌లో ఆర్సీబీ, సీఎస్కే!




ఐపీఎల్ 2024 సీజన్ ప్లే ఆఫ్స్కు సన్రైజర్స్ హైదరాబాద్ అర్హత సాధించింది. గుజరాత్ టైటాన్స్తో ఉప్పల్ వేదికగా గురువారం జరగాల్సిన మ్యాచ్.. వర్షం కారణంగా బంతి పడకుండానే రద్దయ్యింది. దాంతో అంపైర్లు ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. దాంతో 15 పాయింట్స్తో సన్రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ బెర్తు దక్కించుకుంది. పంజాబ్ కింగ్స్తో ఆదివారం జరిగే మ్యాచ్లో సన్రైజర్స్ విజయం సాధిస్తే టాప్-2లో నిలిచే అవకాశం ఉంది. అయితే కేకేఆర్ చేతిలో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోవాల్సి ఉంటుంది. ఒకవేళ పంజాబ్ చేతిలో సన్రైజర్స్ హైదరాబాద్ ఓడినా ప్లే ఆఫ్స్ చేరుతోంది. సన్రైజర్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రద్దవ్వడంతో ఆర్సీబీ, సీఎస్కే డేంజర్ జోన్లో నిలిచాయి. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. శనివారం బెంగళూరు వేదికగా జరిగే మ్యాచ్.. ఆర్సీబీ, సీఎస్కేకు నాకౌట్లాంటిది. ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ మ్యాచ్లో ఆర్సీబీ 18 పరుగుల తేడాతో గెలవాలి. లేదా 18.1 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించాలి. అప్పుడే సీఎస్కే కంటే మెరుగైన రన్ రేట్ సాధిస్తోంది. సీఎస్కే ప్లే ఆఫ్స్ చేరాలంటే ఆర్సీబీని ఓడించాలి. లేదా తక్కువ మార్జిన్తో ఓడిపోవాలి. అయితే ఈ మ్యాచ్కు కూడా వర్ష సూచన ఉండటం ఆర్సీబీ అభిమానులను కలవరపెడుతోంది. ఈ మ్యాచ్ను కూడా వరణుడు అడ్డుకునే అవకాశం ఉంది. అదే జరిగితే ఆర్సీబీ ప్లే ఆఫ్స్ అవకాశాలు ఆవిరవుతాయి. ఫస్టాఫ్ సీజన్లో దారుణంగా విఫలమైన ఆర్సీబీ.. సెకండాఫ్ సీజన్లో దుమ్మురేపింది. వరుసగా 5 మ్యాచ్లు గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. సీఎస్కే టాప్-2లో నిలవాలంటే ఆర్సీబీని ఓడించాలి. అంతేకాకుండా రాజస్థాన్ రాయల్స్, సన్రైజర్స్ తమ తదుపరి మ్యాచ్లో ఓడిపోవాలి.

### సన్‌రైజర్స్‌ని అవమానించిన

## మాజీ క్రికెటర్లపై మాస్ ట్రోలింగ్



ఐపీఎల్-2024లో సన్రైజర్స్ హైదరాబాద్ క్రికెట్ ప్రపంచానికి సరికొత్త పంథా పరిచయం చేసింది. 250+ స్కోరు సాధించడం సర్వసాధారణం అన్నట్లుగా పరుగుల వరద పారిస్తూ రికార్డులు బద్దలుకొట్టింది. అది హైలైట్సా, లైవ్ మ్యాచా అనే సందేహం వచ్చేలా బౌండరీలు మోతతో బ్యాటింగ్ కొనసాగించింది. భీకర బ్యాటర్లకు తోడుగా పవర్ఫుల్ బౌలింగ్ లైనప్తో వరుస విజయాలతో హోరెత్తించింది. అంతిమంగా ఐపీఎల్-2024లో ప్లేఆఫ్స్కు చేరుకుంది. అయితే అద్భుత ఫామ్ ఉన్న ఎస్ఆర్హెచ్ను కొందరు మాజీ క్రికెటర్లు తక్కువగా అంచనా వేశారు. సన్రైజర్స్ ప్లేఆఫ్స్కు చేరుకునే అవకాశం లేదని జోస్యం చెప్పారు. తెలుగు జట్టుకు ఛాన్స్ లేదని హర్భజన్ సింగ్, హర్షా భోగ్లే వంటి ప్రముఖులు వ్యాఖ్యానించారు. 'జియో సినిమా' సైతం హైదరాబాద్ టీమ్ను పరోక్షంగా ట్రోల్ చేసింది. కేకేఆర్, ఆర్ఆర్, సీఎస్కే, ఆర్సీబీ జట్లే ప్లేఆఫ్స్కు చేరుతాయని పోస్టర్ రిలీజ్ చేసింది. కానీ విమర్శకులకు దిమ్మతిరిగే షాక్ ఇస్తూ సన్రైజర్స్ ప్లేఆఫ్స్కు దూసుకెళ్లింది. ఉప్పల్ వేదికగా గురువారం గుజరాత్ టైటాన్స్తో జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో 15 పాయింట్లు చేరుకున్న ఎస్ఆర్హెచ్ తదుపరి దశకు సునాయాసంగా చేరింది. ఇక హైదరాబాద్ టీమ్ టాప్-2 స్థానంపై గురిపెట్టింది. పంజాబ్ కింగ్స్తో జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్ను గెలిచి పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానంలో నిలవాలని భావిస్తోంది. కోల్కతా చేతిలో రాజస్థాన్ రాయల్స్ ఓడి, పంజాబ్పై మన జట్టు గెలిస్తే సన్రైజర్స్ క్వాలిఫయిర్-1కు చేరుకోవచ్చు. మరోవైపు ఎస్ఆర్హెచ్ ప్లేఆఫ్స్కు చేరుకోవడంతో ఆరెంజ్ ఆర్మీ సంబరాలు చేసుకుంటుంది. జట్టును గొప్పగా నడిపిస్తున్న ప్యాట్ కమిన్స్ను కొనియాడుతూ పోస్టు పెడుతుంది. గత సీజన్లో సన్రైజర్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచిన విషయం తెలిసిందే. ఈ సీజన్లో సారథి బాధ్యతలు అందుకున్న కమిన్స్ జట్టును ప్లేఆఫ్స్కు చేర్చాడు. అలాగే ప్లేఆఫ్స్కు చేరదని జోస్యం చెప్పిన మాజీ క్రికెటర్లపై ట్రోలింగ్ చేస్తుంది.

# ఐపీఎల్ విజేతగా నిలిచేది ఆ జట్టే...: మాజీ క్రికెటర్




ఐపీఎల్-2024లో కోల్కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్, సన్రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లేఆఫ్స్కు చేరుకున్నాయి. ఇక మిగిలిన బెర్త్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ తలపడనున్నాయి. శనివారం ఇరు జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్లో సీఎస్కే గెలిస్తే నెట్రన్రేటుతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్కు చేరుకుంటుంది. మరోవైపు ఆర్సీబీ తుదిపరి దశకు చేరుకోవాలంటే నెట్రన్రేటు చాలా కీలకం. సీఎస్కే తొలుత ఓ 200 పరుగులు చేసిందనకుంటే దాన్ని బెంగళూరు 11 బంతులు మిగిలుండగానే ఛేదించాలి. లేదా ఆర్సీబీనే మొదట బ్యాటింగ్ చేస్తే కనీసం 18 పరుగుల తేడాతో విజయం సాధించాలి. అప్పుడే రాయల్ ఛాలెంజర్స్ ప్లేఆఫ్స్కు చేరుకుంటుంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అయితే ఆర్సీబీకి నిరాశే. సీఎస్కే ప్లేఆఫ్స్కు చేరుకుంటుంది. ఈ మ్యాచ్ ఫలితంతో ప్లేఆఫ్స్ రేసు ముగుస్తుంది. అయితే బెంగళూరు జట్టు ప్లేఆఫ్స్ చేరితే కప్ ఎగరేసుకునిపోతుందని భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. వరుస విజయాలతో హోరెత్తిస్తున్న ఆర్సీబీ తదుపరి దశకు చేరితే, మిగిలిన జట్లకు ఎంతో ప్రమాదకరమని పేర్కొన్నాడు. రేపటి మ్యాచ్ హోరాహోరీగా సాగుతుందని తెలిపాడు.

"రేపటి పోరులో గెలవడం ఇరు జట్లకు అంత సులువు కాదు. కానీ ఆర్సీబీ మంచి ఊపు మీదుంది. అదే జోరులో సీఎస్కేపై నెగ్గి బెంగళూరు తుదిపరి దశకు చేరితే, ప్లేఆఫ్స్కు వెళ్లిన మిగిలిన మూడు జట్లకు ఇది ఎంతో ప్రమాదకరం. ప్రస్తుతం ఆర్సీబీ కంటే డేంజర్ టీమ్ ఏదీ లేదు. అయితే కీలక మ్యాచ్లో ఎలా సత్తాచాటాలో చెన్నైకి బాగా తెలుసు""అయితే ప్రస్తుతం సీఎస్కే జట్టు ఇబ్బందుల్లో ఉంది. ఆటగాళ్ల గాయాల సమస్యలు, కొత్త కెప్టెన్, ధోనీ నాయకత్వం వహించకపోవడం ప్రతికూలతలు. అప్పుడప్పుడు ధోనీ ఫీల్డింగ్ సెట్ చేస్తుండటం మనం చూశాం. కానీ అతను కెప్టెన్ కాదు. గతంలో జడేజా సారథి ఉన్నప్పుడు ఇదే పరిస్థితి చూశాం. చెన్నై మెరుగైన ప్రదర్శన చేయలేకోయింది. అయితే రేపటి మ్యాచ్లో విజయం సాధించి ప్లేఆఫ్స్కు వెళ్లాలని సీఎస్కే అభిమానులు ఆశిస్తున్నారు" అని ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు..

## కేన్ మామ.. ఎలా ఉన్నావ్? : కావ్య మారన్



ఉప్పల్ వేదికగా నిన్న జరగాల్సిన సన్రైజర్స్ హైదరాబాద్-గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దైన విషయం తెలిసిందే. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ దక్కింది. ఈ నేపథ్యంలో 15 పాయింట్లకు చేరుకున్న ఎస్ఆర్హెచ్ ప్లేఆఫ్స్కు అర్హత సాధించింది. మరోవైపు గుజరాత్ 12 పాయింట్లతో ఈ సీజన్ను ముగించింది. గుజరాత్ టైటాన్స్ ఆడాల్సిన గత రెండు మ్యాచ్లు వరుణుడి కారణంగానే రద్దవ్వడం గమనార్హం. కోల్కతా నైట్ రైడర్స్తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో గుజరాత్ ప్లేఆఫ్స్ ఆశలు గల్లంతయ్యాయి. తమ ఆఖరి లీగ్ మ్యాచ్లో అయినా గెలిచి సీజన్ విజయంతో ముగించాలనుకుంటే మరోసారి నిరాశే ఎదురైంది. అయితే ఎస్ఆర్హెచ్-గుజరాత్ మ్యాచ్ జరగనప్పటికీ ఉప్పల్లో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సన్రైజర్స్ మాజీ ప్లేయర్ కేన్ విలియమ్సన్తో సహ యజమాని కావ్య మారన్ ముచ్చటించారు. ఆలింగనం చేసుకుని ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలా ఉన్నావంటూ మాట్లాడుకున్న వాళ్ల వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఎస్ఆర్హెచ్ వదులుకోవడంతో విలియమ్సన్ గుజరాత్ టైటాన్స్కు వెళ్లిన విషయం తెలిసిందే. హైదరాబాద్ జట్టు తరఫున కేన్ మామ 2015 నుంచి 2022 వరకు ప్రాతినిథ్యం వహించాడు. ఎస్ఆర్హెచ్కు 76 మ్యాచ్లు ఆడిన విలియమ్సన్ 36 సగటుతో 2101 పరుగులు చేశాడు. 18 హాఫ్ సెంచరీలు సాధించాడు. కెప్టెన్గానూ కేన్ అలరించాడు. 46 మ్యాచ్లో జట్టును నడిపించాడు. 2018 సీజన్లో జట్టును ఫైనల్కు చేర్చాడు. కానీ అంతిమ పోరుతో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడిన సన్రైజర్స్ రన్నరప్గా నిలిచింది.

# సలార్2లో భయంకరమైన పాత్ర



ప్రభాస్ నటిస్తున్న సలార్ 2 ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈసారి ప్రభాస్ లేకుండా షూటింగ్ ప్రారంభించడానికి సిద్దంగా ఉన్నారు. అందుకు కారణం, ప్రభాస్ నెక్స ప్రాజెక్టు కల్కి 2898 ఏడి సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉండనున్నారు. ఈ విషయంలో త్వరలోనే ఒక అప్డేట్ రాబోతోంది. ఇక సినిమాలో స్టార్ట్ క్యాస్ట్ ఏ రేంజ్ లో ఉందొ స్పెషల్ గా చెప్పనవసరం లేదు. సలార్ 1 లో భయంకరమైన సైకో విలన్స్ హైలెట్ గా నిలిచారు. ఇక సెకండ్ పార్ట్ శౌర్యంగాపర్వం లో అంతకు మించి అనేలా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సలార్ 2 చిత్రాన్ని హోంబలే ఫిలిమ్స్ నిర్మిస్తోంది. ఈ సినిమాలో పఎథ్వీరాజ్ సుకుమారన్, శ్రీయా రెడ్డి, శ్రుతి హాసన్, మరియు టిన్ను ఆనంద్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఇక లేటెస్ట్ గా వినిపిస్తున్న టాక్ ప్రకారం సినిమాలో మరో భయంకరమైన క్యారెక్టర్ ప్రవేశించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రసిద్ధ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో ఈ ప్రతిష్టాత్మక సీక్వెల్ లో కీలక పాత్ర పోషించనున్నారట. షైన్ టామ్ చాకో పాత్రకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు, కానీ అతని పాత్ర పవర్ఫుల్ గా ఉండబోతుందని టాక్స్ వినిపిస్తున్నాయి. మలయాళ సినీ పరిశ్రమలో తన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న షైన్ టామ్ చాకో విలన్ పాత్రలతో ఒక వైబ్ క్రియేట్ చేయగలడు. నాని నటించిన దసరా సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితమయ్యాడు. ఇప్పుడు సలార్ 2 లో అతను భాగమైతే, తెలుగు సినీ పరిశ్రమలో తన కెరీర్ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. షైన్ టామ్ చాకో టాలీవుడ్ లో తన తొలి అడుగు వేస్తూ, దసరా సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సలార్ 2 లో అతని పాత్ర ఏవిధంగా ఉంటుందోనని ప్రేక్షకులు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ అవకాశం అతని కెరీర్ కి పెద్ద మలుపు తీసుకురావచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సలార్ 2 ప్రాజెక్ట్ పై అంచనాలు ఇప్పటికే గట్టిగా ఉన్నాయి. హై వోల్టేజ్ కాంబినేషన్ లో రూపొందిన ఈ చిత్రం, సలార్ విజయాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.




డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్ అంచనాలు పెంచేస్తోంది. రీసెంట్గా బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్ను ముగించేసుకోవడం, ఆ తరువాత డార్లింగ్ ప్రభాస్ సెట్లోకి రావడం.. ఇలా ప్రతీ ఒక్క అప్డేట్తో కన్నప్ప నేషనల్ వైడ్గా ట్రెండ్ అవుతూనే వస్తోంది. తాజాగా కన్నప్పకు సంబంధించిన మరో అప్డేట్ నెట్టింట్లో వైరల్ కాసాగింది. కన్నప్ప చిత్రంలోని ఓ కీలక పాత్రలో కాజల్ అగర్వాల్ నటిస్తోంది. ఈ మేరకు నెట్టింట్లో ట్రెండ్ అవు తోంది. ఆల్రెడీ విష్ణు మంచు, కాజల్ కలిసి ఇది వరకు మోసగాళ్లు మూవీని చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇలా మంచు విష్ణు టైటిల్ రోల్లో చేస్తోన్న కన్నప్ప చిత్రంలో కాజల్ ఓ కీ రోల్ను పోషిస్తున్నారు. కలెక్షన్ కింగ్ డా. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ కన్నప్ప చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ మూవీని ఎక్కువగా న్యూజిలాండ్లోని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ హైద్రాబాదలో జరుగుతోంది. మే 20న కేన్స్లో జరిగే ఫిల్మ్ ఫెస్టివల్లో కన్నప్ప టీజర్ను లాంచ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.



## మనం పదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా మే23న స్పెషల్ షోలు

లెజెండరీ అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'మనం'. మే23, 2014న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాధించడంతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యుత్తమ క్లాసిక్ మూవీ గా నిలిచింది. 'మనం' విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ క్లాసిక్ ఎంటర్టైనర్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. మే23న రెండు తెలుగు



రాష్ట్రాలలో 'మనం' స్పెషల్ షోలని ప్రదర్శించబోతున్నారు. హైదరాబాద్, విజయవాడ, వైజాగ్లో ఇప్పటికే బుకింగ్స్ ఓపెన్ చేశారు. ఈ మ్యాజికల్ అప్డేట్ ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియాలో పంచుకుంటూ మనం తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన చిత్రం. థియేటర్లలో మరో సారి సెలబ్రేట్ చేసుకుందాం' అని ట్వీట్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మక నిర్మాణంలో, రిలయన్స్ ఎంటర్టైన్మెంట్ సమర్పణలో విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అక్కినేని మూడు తరాల హీరోలు కలసి తెరపై కనిపించడం ప్రేక్షకుల మనసులో చేరగని ముద్ర వేసింది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ అందించిన ఆల్బమ్ ఎవర్ గ్రీన్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు పదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, ప్రేక్షకులని మరోసారి మెస్మరైజ్ చేయబోతోంది.

మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలతో పాటు ఆడియెన్స్ ప్రశంసలు కూడా అందుకున్నారు. అయితే ఈ దర్శకుడు ఇప్పుడు హీరోగా తన అదఎష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. యావరేజ్ స్టూడెంట్

## యావరేజ్ స్టూడెంట్
### నాని బోల్డ్ ఫస్ట్ లుక్

నాని అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్టైన్మెంట్స్ ఎల్ఎల్పి బ్యానర్పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ యూత్ఫుల్ లవ్, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్టైనర్ ప్రమోషన్ను చిత్రయూనిట్ ప్రారంభించింది. ఈ రోజు ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ బోల్డ్ అండ్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య ఎలాంటి కెమిస్ట్రీ ఉంటుందో అర్థమవుతోంది. స్నేహా మాలవ్య, సాహిబా భాసిన్, వివియా సంత్లు హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి సజీష్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, కార్తీక్ బి కొడకండ్ల సంగీతం అందిస్తున్నారు. ఉద్ధవ్ ఎస్ బి ఈ చిత్రానికి ఎడిటర్. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలోనే ప్రకటించనున్నారు.

## మే 24న డర్టీ ఫెలో


శ్రీమతి గుడూరు భద్ర కాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2022 సిమ్రితి హీరో హీరోయిన్లుగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జి. యస్. బాబు నిర్మించిన చిత్రం డర్టీ ఫెలో. ఈ సినిమా మే 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. సంస్థ కార్యాలయంలో ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర మూవీ దర్శకులు మల్లిడి వశిష్ఠ ట్రైలర్ ను రిలీజ్ చేసారుర. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో శాంతిచంద్ర చిత్ర దర్శకులు మూర్తి సాయి అడారి మరియు చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సినిమా సాంగ్స్ మధుర ఆడియో ద్వారా మార్కెట్లో రిలీజ్ అయ్యాయి. దర్శకులు మల్లిడి వశిష్ఠ మాట్లాడుతూ: శాంతిచంద్ర హీరోగా నటించిన డర్టీఫెలో సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేయడం జరిగింది మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మూవీ టిమ్ సభ్యులందరికీ అభినందనలు అని అన్నారు. చిత్ర హీరో శాంతి చంద్ర మాట్లాడుతూ: మా డర్టీఫెలో సినిమా ట్రైలర్ను రిలీజ్ చేసి టిమ్ని అభినందించిన మల్లిడి వశిష్ఠ గారికి ధన్యవాదములు. మే 24న డర్టీ ఫెలో సినిమా గ్రాండ్ లెవెల్ లో రిలీజ్ అవుతుంది. ఇటీవల మధుర ఆడియో ద్వారా రిలీజ్ అయిన అన్ని పాటలు మంచి రెస్పాన్స్ను సొంతం చేసుకున్నాయి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది అని అన్నారు. చిత్ర దర్శకులు మూర్తి సాయి ఆడారి



మాట్లాడుతూ : డర్టీ ఫెలో ట్రైలర్ ను దర్శకులు వశిష్ఠ ఆవిష్కరించడం చాలా హ్యాపీగా ఉంది. మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమాలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయి అని అన్నారు.

## అంతర్జాతీయ వేదికపై మలయాళీ మూవీ వడక్కన్

కిషోర్, శ్రుతి మీనన్ నటించిన వడక్కన్ మూవీ ప్రపంచ స్థాయి వేదికపై మెరిసింది. రసూల్ పూకుట్టి, కీకో నకహరా, బిజిబాల్, ఉన్నిఆర్ సంయుక్తంగా నిర్మించగా.. సాజీద్ ఎ దర్శకత్వంలో ఈ మూవీ వచ్చింది. బ్రస్సెల్స్ ఇంటర్నేషనల్ ఫెంటాస్టిక్ ఫిల్మ్ ఫెస్టివల్ లో స్థానం సంపాదించుకుంది. ఆఫ్బీట్ మీడియా గ్రూప్ అనుబంధ సంస్థ ఆఫ్బీట్స్టూడియోస్ బ్యానర్పై వడక్కన్ను నిర్మించారు. ఈ చిత్రం ప్రాచీన ఉత్తర మలబార్ జానపద కథల నేపథ్యంలో సాగుతుంది. మస్యాత్మకమైన వస్త్రాన్ని నేయడం ద్వారా అతీంద్రియ థ్రిల్లర్ రంగాల్లోకి లోతుగా పరిశోధిస్తుంది. తమ సినిమాకు ఇంతటి గుర్తింపు రావడంతో భ్రమయుగం, భూతకాలం దర్శకుడు రాహుల్ సదాశివన్ హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఇలా పేర్కొన్నాడు. వడక్కన్కి లభించిన అంతర్జాతీయ గుర్తింపు చాలా సంతోషకరమైనది. మలయాళ చిత్రసీమను అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టడం ఎంతో గర్వంగా ఉంది అని అన్నారు. ఆఫ్బీట్ మీడియా గ్రూప్ వ్యవస్థాపకుడు నిర్మాత, జైదీప్ సింగ్ మాట్లాడుతూ.. వడక్కన్తో ప్రపంచ స్థాయి కాస్ట్ క్రూ మద్దతు ఉన్న గ్లోబల్ సెన్సిబిలిటీలతో హైపర్ లోకల్ కథనాలను చెప్పడం ద్వారా భారతీయ సినిమాని పునర్నిర్వచించడమే మా లక్ష్యం అని అన్నారు.



## సూర్య చేతుల మీదగా హిట్ లిస్ట్ మూవీ టీజర్


తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్రఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ మీనన్ ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్ లిస్ట్. సూర్య కతిర్ కాకల్లార్, కే. కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్. కె. సెల్యులాయిడ్స్ పై డైరెక్టర్ కె. ఎస్. రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు



సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచగా. నేడు ఈ సినిమాకి సంబంధించిన టీజర్ వెర్సటైల్ హీరో సూర్య చేతుల మీదగా లాంచ్ చేశారు. యాక్షన్, సస్పెన్స్, క్రైమ్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా టీజర్ చాలా బాగుంది. ప్రెసెంట్ ఆడియన్స్ ని ఎక్కువగా క్రైమ్, సస్పెన్స్ జానర్ మూవీస్ అట్రాక్ట్ చేస్తున్నాయి ఇది కూడా ఆ జానర్ లోకి రావడం అదే విధంగా టీజర్ సినిమా పైన అంచనాలను పెంచేస్తోంది. టీజర్ చూసిన అనంతరం హీరో సూర్య మాట్లాడుతూ : టీజర్ చాలా బాగుంది సినిమా ఇంకా బాగుంటుందని ఆశిస్తున్నాను. ఖచ్చితంగా ఈ సినిమా విజయ్ కనిష్క కి ఈ టీం కి మంచి సక్సెస్ ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## ఇకపై వరుస చిత్రాలు చేస్తాను
### ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్

ప్రతాని రామకఎష్ణగౌడ్... నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, తెలంగాణ ఫిలిం చాంబర్ అధ్యక్షుడిగా తెలుగు చిత్ర సీమకు పరిచయం అక్కర్లేని పేరు. చిత్ర పరిశ్రమకు సంబంధించి ముఖ్యంగా చిన్న నిర్మాతలపాలిట వరంగా మారిన వ్యక్తి. 1992లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఆయన 36 సినిమాలను నిర్మించి, 7చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇటీవలకాలంలో దర్శకత్వాన్ని పక్కనపెట్టి, పూర్తిగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ కార్యకలాపాల్లో మునిగిపోయిన ఆయన మరల మెగాఫోన్ పట్టి దీక్ష పేరుతో ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శనివారం (మే 18) ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు. ఆ వివరాలు పాఠకుల కోసం.. నాకు చదువుకునే రోజుల నుంచే నటన అంటే పిచ్చి. మా కాలేజీలో లంబాడోళ్ల రాందాస్ అనే నాటకం వేశాము. అది నాకు బాగా పేరు తెచ్చిపెట్టింది. అప్పటి నుంచే మిత్రులు నేను నటుణ్ణి కావాలని ప్రోత్సహిస్తూ వచ్చారు. దాంతో నాకు కూడా చిత్రపరిశ్రమలో నిలబడాలనే కోరిక కలిగింది. దాంతో 1992లో పరిశ్రమలోకి అడుగుపెట్టాను. మూడు దశాబ్దాలకు పైగా దర్శక, నిర్మాతగా ఇటీవల కాలంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా ఊపిరి సలపని బాధ్యతల వల్ల దర్శకత్వానికి కొంత గ్యాప్ వచ్చిన మాట వాస్తవమే. ఆ గ్యాప్కు బ్రేక్ ఇస్తూ.. కొద్ది రోజుల క్రితమే దీక్ష అనే సినిమాను ప్రారంభించాను. మంచి సబ్జెక్ట్. అలాగే ఈ సినిమా తర్వాత లేడీ కబడ్డీ జట్టు సినిమా చేయబోతున్నాను. దీన్ని 18 లాంగ్వేజ్లో చేయాలని, భారీ ప్లాన్ వేస్తున్నాం. దీనికి సంబంధించిన సాంగ్స్ రికార్డింగ్ కూడా పూర్తయ్యింది. మంగ్లీ 2 పాటలు, మధుప్రియ 1 పాట పాడారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. దర్శక, నిర్మాత అన్న ట్యాగ్ నా పేరు ముందు ఉండటమే నాకు ఇష్టం.



అలాగే తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు అన్నది అత్యున్నత గౌరవం. తెలంగాణకు సంబంధించిన కళాకారులు, నిర్మాతలు, దర్శకులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో దీన్ని స్థాపించాము. అయితే ప్రాంతాలతో సంబంధం లేకుండా ఇప్పటికి దాదాపు 16 వేలకు పైగా కళాకారులు, టెక్నీషియన్స్ మా సంస్థలో సభ్యులుగా చేరారు. ఇది చాలా గర్వంగా అనిపిస్తుంది. మా సంస్థ ద్వారా అనేక మందికి సినిమాల పట్ల, నిర్మాణం పట్ల అవగాహన కల్పిస్తూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నాం. అది మంచి ఫలితాలు ఇస్తోంది. నేను నిర్మించిన, దర్శకత్వం వహించిన ప్రతి సినిమా నాకు మంచి అనుభూతిని ఇచ్చాయి. అయితే సూపర్ కఎష్ణగారితో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రానికి దర్శకత్వం వహించటం ఎప్పటికీ మర్చిపోలేని స్వీట్ మెమరీ.

## లగ్గం డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభం


సుభిషి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేశ్ చెప్పాల రచన -దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే సంభరాన్ని, విందుని, చిందుని, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది పెళ్లి కల్చర్ ఫ్యామిలీ డ్రామా ప్రతి ఒక్కరు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు, కొత్త ఎక్స్పీరియన్స్ కళ్ళముందు ఉంచే ఈ చిత్రం కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రమవుతుందని దర్శకుడు రమేష్ చెప్పాల తెలిపారు. ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ప్రసాద్ ల్యాబ్ లో ప్రారంభం అయ్యాయి. నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా స్టార్ట్



అయిన ఈ కార్యక్రమంలో సాయి రోనక్ తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సీనియర్ ఆర్టిస్టులు రోహిణి, ఎల్.బి శ్రీరామ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ - మాటలు స్క్రీన్ ప్లే- దర్శకత్వం రమేశ్ చెప్పాల, సంగీతం:చరణ్ అర్జున్.ఎడిటర్: బొంతల నాగేశ్వర రెడ్డి. కెమెరామెన్: బాల్ రెడ్డి. ఆర్ట్:కఎష్ణ సాహిత్యం: కాసర్ల శ్యామ్. సంజయ్ మహేశ్ వర్మ కొరియోగ్రఫీ. అజయ్ శివశంకర్.

## లవ్ మీ ఆడియెన్స్కి నచ్చి పెద్ద హిట్ అవుతుందని

యంగ్ హీరో ఆశిష్, వైష్ణవి చైతన్య హీరోయిన్గా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం లవ్ మీ. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. ఇఫ్ యు డేర్ అనేది ఉప శీర్షిక. ఈ హారర్ థ్రిల్లర్ను ప్రపంచ వ్యాప్తంగా మే 25న రిలీజ్ చేస్తున్నారు. గురువారం నాడు ఈ సినిమా ట్రైలర్ను రిలీజ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్రయూనిట్ మాట్లాడుతూ.. దిల్ రాజు మాట్లాడుతూ..



అరుణ్, నాగ ఈ చిత్రానికి బలం. ఇంత వరకు నేను దర్శకుల్ని పరిచయం చేశాను. మొదటి సారి నాగను నిర్మాతగా పరిచయం చేస్తున్నాను. ట్రైలర్ చూస్తే టీం పడ్డ కష్టం తెలుస్తుంది. ఇది న్యూ ఏజ్ లవ్ స్టోరీ కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044